ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో

✍ మీకు నిజం రాసే ధైర్యం ఉందా?

అందుకు

వార్త సంధ్య మీ వేదిక!

రండి — ప్రజల గళంగా,

నిజం కోసం మాతో కలవండి.

ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya

వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 172 బుధవారం 10 - 06 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 172 Wednesday 10 - 06 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుంది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మహిళాశక్తి సభ
- స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన సీఎం
- మన సంస్కృతి, సంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మహిళాశక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు



వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 09 :

మన సంస్కృతి, సంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి మహిళాశక్తిని ప్రపంచానికి చాటిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందని తెలిపారు. స్వయం సహాయక బృందాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేశారు. జెండా ఊపి ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సభలో పాల్గొని రేవంత్? రెడ్డి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని పేర్కొన్నారు.అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారని, వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలని, ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి వచ్చిందని - మిగతా 2 లో

రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
- ధాన్యం కొనుగోలు వ్యవహారంలో ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని వ్యాఖ్య
- కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపాటు

మేము 18 గంటలు కష్టపడుతుంటే హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు



- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రాష్ట్ర కేబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తోందన్న భట్టి
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దివాలా తీయించిందని మండిపాటు
- తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 76 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

వార్త సంధ్య, హైదరాబాద్, జూన్ 09 :

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ - మిగతా 2 లో

రానున్న రోజుల్లో ఎల్‌నినో మరింత తీవ్రరూపం



- నైరుతి రుతుపవనాల్లో తగ్గనున్న వర్షపాతం
- ఎల్‌నినో పరిస్థితులపై బులెటిన్ విడుదల చేసిన ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు
- తగ్గనున్న నైరుతి వర్షాలు
- పర్యావరణానికి, మత్స్య పరిశ్రమకు నష్టం
- సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితి

వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 09 :

గత నెలలో పసిఫిక్ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పుల కారణంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడ్డాయని, తాజాగా అవి తీవ్ర రూపం దాల్చాయని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు వెల్లడించారు. వచ్చే రోజుల్లో మరింత తీవ్రతరం అవుతాయని పేర్కొన్నారు. ఈ నెల నుంచి - మిగతా 2 లో

సగం తిన్న యాపిల్స్‌ను జనాల్లోకి విసిరిన డీకే శివకుమార్

- కర్ణాటక సీఎంపై తీవ్ర విమర్శలు
- సీఎం అయిన తర్వాత తన స్వంత నియోజకవర్గం కనకపురలో డీకేశివకుమార్ భారీ ర్యాలీ
- ఆయనకు క్రేన్ సాయంతో భారీ యాపిల్ పండ్ల దండను బహుకరించిన అభిమానులు

వార్త సంధ్య,బెంగళూరు, జూన్ 09 :

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సగం తిన్న యాపిల్ పండ్లను జనాల్లోకి విసరడం విమర్శలకు తావిస్తోంది. సీఎం అయిన తర్వాత తన సొంత నియోజకవర్గం కనకపురలో డీకేశివకుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు క్రేన్ సాయంతో భారీ యాపిల్ పండ్ల దండను బహూకరించారు. ఆయన ఆ దండ నుంచి యాపిల్స్ తీసి సగం తిని, మిగిలిన పండును అక్కడ - మిగతా 2 లో



పీఓకేలో రక్తపాతం..

- పాక్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోవాలి - భారత్
- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చెలరేగిన హింస.. 30 మంది మృతి
- చౌకగా పిండి, విద్యుత్ కోరుతూ ప్రజల ఆందోళనలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత్
- పాక్‌ను అంతర్జాతీయ సమాజం నిలదీయాలని పిలుపు
- ప్రజలపై పాక్ బలగాల ఊచకోత అని ఆరోపణలు



వార్త సంధ్య,ఢిల్లీ, జూన్ 09 :

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లోని రావల్‌కోట్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో పౌరులు మరణించడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. నిరసనకారులపై పాకిస్థాన్ సాగించిన అణచివేత చర్యలకు గానూ, ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజం జవాబుదారీని చేయాలని ఆశిస్తున్నట్లు భారత్ మంగళవారం పేర్కొంది.జూన్ 7, 8 తేదీల్లో రావల్‌కోట్‌లో భద్రతా బలగాలకు, జాయింట్ అవామీ - మిగతా 2 లో

శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే ప్రాణాంతకమే!



- దేశవ్యాప్తంగా 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- తీవ్రమైన వడగాల్పులతో పెరుగుతున్న మరణాల సంఖ్య
- వృద్ధులు, చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఎండలు
- రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో తప్పని ఆరోగ్య ముప్పు
- తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్న వైద్య నిపుణులు

నేడు విశాఖ వెళుతున్న జగన్



- స్టీల్ ప్లాంట్ ప్రమాద బాధితులకు పరామర్శ
- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- ఎనిమిది మంది కార్మికుల దుర్మరణం
- ఘటనపై ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జగన్

వార్త సంధ్య, అమరావతి, జూన్ 09 :

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని రేకెత్తించింది. ఈ దారుణ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను, అలాగే గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించేందుకు వైసీపీ అధినేత జగన్ నేడు విశాఖలో - మిగతా 2 లో

మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి

క్షతగాత్రుడి మాటలతో కదిలిపోయాను : మంత్రి లోకేష్

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఘోర ప్రమాదం
- విశాఖలో మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించిన లోకేష్
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, శాశ్వత ఉద్యోగం హామీ
- కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి లోకేష్ పరామర్శ
- ప్రమాద కారణాలపై ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు
- ఉక్కు కర్మాగారాన్ని కాపాడాలంటూ ఆసుపత్రిలో క్షతగాత్రుడి విజ్ఞప్తి



వార్త సంధ్య, అమరావతి, జూన్ 09 :

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. బాధితులను పరామర్శించిన అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న భరోసాను వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కాంట్రాక్ట్ లేదా పర్మనెంట్ అనే తేడా లేకుండా మృతుల కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్రకటించిన వివరాలను లోకేష్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనంగా రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రతి కుటుంబానికి అందిస్తున్నట్లు తెలిపారు. నిన్న రాత్రి ఘటనా - మిగతా 2 లో

విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం



- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదస్థలిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- కార్మికుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్న పవన్
- క్షతగాత్రులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం
- కిమ్స్ ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన డిప్యూటీ సీఎం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- త్వరలో కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహిస్తానని వెల్లడి

వార్త సంధ్య, విశాఖపట్నం, జూన్ 09 :

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖకు చేరుకున్న ఆయన కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా అడిగి ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌లోని ప్రమాద స్థలాన్ని పరిశీలించి యాజమాన్యం, ఉన్నతాధికారులతో మాట్లాడారు.ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు - మిగతా 2 లో

సంపాదకీయం

యుద్ధం ఉన్నట్టా... లేనట్టా?!

అయోమయాన్ని సృష్టించటానికీ, అవతలి పక్షంపై పైచేయి సాధించటానికీ ఎంతకైనా తెగించే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈసారి అమెరికన్ కాంగ్రెస్‌కు పెద్ద అబద్ధం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరాన్‌తో శత్రుత్వాన్ని ఆపి, అక్కడున్న సేనలనువెంటనే వెనక్కి పిలిపించాలని 215--208 ఓట్ల తేడాతో బుధవారం అమెరికన్ కాంగ్రెస్ తీర్మానించగా, 'అసలు యుద్ధం ఎక్కడుంది? అది ఏప్రిల్ మొదటి వారంలోనే ముగిసి పోయింది. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అది కొనసాగుతోంది'అంటూ ట్రంప్ లేఖ రాశారు. ఇజ్రాయెల్‌తో కుమ్మక్కై, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై మొదలు పెట్టిన దండయాత్ర ఇప్పటికీ ఆగలేదు. హార్ముజ్ జలసంధి ఇంకా తెరుచుకోలేదు. తమ షరతులకు తలొగ్గితేనే ఒప్పందం సాధ్యమంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ తీర్మానానికి కొన్ని గంటలముందు కూడా అమెరికా దాడులకు ప్రతీకారంగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులు చేసింది. కానీ ఈ ఘర్షణల్ని యుద్ధంగా పరిగణించరాదని ట్రంప్ భాష్యం చెబుతున్నారు.నిజానికి యుద్ధం ఆపాలని ప్రతినిధుల సభ ఆదేశించినంత మాత్రాన ట్రంప్‌కొచ్చే నష్టమేం లేదు. ఆ తీర్మానం చట్టపరంగా కీలకమైన చర్యే కావొచ్చు, కానీ ఆచరణలో అదే మంత పనికొచ్చేది కాదు. నలుగురు రిపబ్లికన్ సభ్యులు డెమాక్రాట్లతో చేయి కలపటంతో తీర్మానం ఆమోదం పొందింది. 1973లో వచ్చిన యుద్ధ అధికారాల చట్టంకిందకాంగ్రెస్ అనుమతి లేకుండా అధ్యక్షుడు యుద్ధంలోకి దిగితే, రెండు నెలల్లో దాన్నిముగించాల్సి ఉంటుంది.ఒకవేళ యుద్ధం ఇంకా కొనసాగించాల్సిన అవసరం ఉందని భావిస్తే మరో 30 రోజులు పొడిగించటానికి అధ్యక్షుడికి వెసులుబాటుంది. కానీ అటు తర్వాత మాత్రం అసాధ్యం. ట్రంప్ రాసిన లేఖ ప్రకారం నిండా నెలకుమించి యుద్ధం సాగలేదు! కాల్పుల విరమణ అమల్లో ఉందంటే యుద్ధం లేనట్టేననీ, 'అవసరమైన'సందర్భాల్లో చేస్తున్న దాడుల్ని యుద్ధంగా పరిగణించరాదనీ యుద్ధ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ వాదిస్తున్నారు.తలా తోకా లేకుండా మాట్లాడటంలో ట్రంప్ సిద్ధహస్తుడు. ఒకపక్క కాంగ్రెస్ చేసిన తీర్మానం దేశభక్తి రాహిత్యమంటూనే, అదే నోటితో అదెప్పుడో ముగిసిందని చెబు తున్నారు. ఆయన తర్కం ప్రకారం యుద్ధం చేయటమే దేశభక్తి అయితే, దాన్ని నిలి పేసిన తనకూ దేశభక్తి లోపించినట్టే. ఈ వాదప్రతివాదాల మాటెలావున్నా ఇలాంటి అధ్యక్షుణ్ణి నెత్తిన పెట్టుకున్నందుకు ముమ్ముందు ఆ దేశం భారీ మూల్యం చెల్లించక తప్పదు. ఈ నెలాఖరుతో యుద్ధం వంద రోజులకు చేరుతుంది.యుద్ధం ఆగేందుకు ఇప్పటికి నాలుగుసార్లు ప్రతినిధుల సభలో డెమాక్రాట్లు తీర్మానాలు పెట్టారు. కానీ మొదటి మూడుసార్లూ అవి వీగిపోయాయి. మూడోసారి తీర్మానమైతే 212--212తో ఎటూతేలకుండా ముగిసింది. ఈసారి అది నెగ్గినా ట్రంప్ తన తర్కంతో మధ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. యుద్ధంవల్ల ఇరాన్‌లో ఇంతవరకూ 3,400 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, 13 మంది అమెరికన్ సైనికులు మరణించారు. 2,900 కోట్ల డాలర్లు ఖర్చయిందని పెంటగాన్ చెబుతుండగా, ఇదంతా ముగిసేసరికి లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు హెచ్చరి స్తున్నారు.ట్రంప్ మూర్ఖత్వం ఇలాగే కొనసాగితే అమెరికా నిండా మునగటం ఖాయం. దాంతో పాటు డాలర్‌తో ముడిపడివున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నీ దివాలా స్థితికి చేరుకుంటాయి. ఇంధనం, ఎరువుల ధరలు ఆకాశాన్నంటి ఇప్పటికే ట్రంప్ రేటింగ్ నేల చూపులు చూస్తోంది. ప్రతినిధుల సభ చేసిన తీర్మానంవంటిదే రిపబ్లికన్ల ఆధిక్యతగల సెనేట్‌లో కూడా చేస్తే అమెరికా అధ్యక్షుడి సంతకం అవసరం లేకుండానే యుద్ధం ఆపాల్సి ఉంటుంది. అయితే అలాంటి సందర్భం ఎదురైనప్పుడు సైతం దాన్ని ట్రంప్ వీటో చేయొచ్చని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు.మొత్తానికి అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ తీర్మా నిస్తే తప్ప ఇవన్నీ పెద్దగా పనికొచ్చేవి కాదు.

విశాఖ స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున పరిహారం

మొదటిపేజీ తరువాయి - ప్రకటించారు. గాయపడిన వారికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందిస్తామని, వారి పూర్తి చికిత్స ఖర్చులను ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం కల్పిస్తామన్నారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందుతాయని వివరించారు. మృతుల పిల్లల చదువులకు కూడా యాజమాన్యం సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.గత 30 ఏళ్లలో ఇలాంటి ఘోర దుర్ఘటన జరగలేదని పవన్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ముందు రోజు రాత్రి కూడా ప్లాంట్‌లో ఇలాంటి చిన్న సాంకేతిక లోపం తలెత్తిందని, అయితే రాత్రి వేళ కార్మికులు ఎవరూ లేకపోవడం వల్ల ఎవరికీ తెలియలేదని తన దృష్టికి తెచ్చారని ఆయన వివరించారు. ప్లాంట్‌లో భద్రతా ప్రమాణాలు, యంత్రాల ఆధునికీకరణపై దర్యాప్తు చేయడానికి ఒక ప్రత్యేక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని, వారి నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలపై, వారి భద్రతపై త్వరలోనే ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి స్వయంగా కార్మికులతో మాట్లాడతానని పవన్ హామీ ఇచ్చారు. ఇలాంటి ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం బాధపడి వదిలేయకుండా.. ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ కల్పించేందుకు యాజమాన్యం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ద

నేడు విశాఖ వెళుతున్న జగన్

మొదటిపేజీ తరువాయి - పర్యటించనున్నారు.ఈ ప్రమాదంపై జగన్ ఇప్పటికే తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ఆయన స్పందిస్తూ... బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని స్థానిక వైసీపీ నాయకులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు పార్టీ శ్రేణులు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. నిన్న సాయంత్రం స్టీల్‌ప్లాంట్‌లో ఒక పెద్ద పేలుడు సంభవించింది. 150 టన్నుల లాడిల్ నుండి కరిగిన ఉక్కు ఒక్కసారిగా కిందపడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా... మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో అత్యవసర చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం.

పీఓకేలో రక్తపాతం..

మొదటిపేజీ తరువాయి - యాక్షన్ కమిటీ (జేఏఏసీ) మద్దతుదారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరిగాయి. ఈ హింసాకాండలో ఆరుగురు నిరసనకారులు, నలుగురు పోలీసులు, ఒక సామాన్య పౌరుడితో సహా 30 మంది మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు.

అసలేం జరిగింది

సరసమైన ధరలకు గోధుమ పిండి, విద్యుత్ సరఫరా చేయాలని, రాజకీయ హక్కులు కల్పించడంతో పాటు తమ ప్రాంతంపై చూపుతున్న వివక్షను అంతం చేయాలని డిమాండ్ చేస్తూ జేఏఏసీ అనే పౌర సమాజ కూటమి ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే నిరసనలు ఉద్రిక్తంగా మారి హింసకు దారితీశాయి. నిరసనకారులే ముందుగా కాల్పులు జరిపారని, అందుకే తాము ఆత్మరక్షణ కోసం స్పందించాల్సి వచ్చిందని పాకిస్థాన్ అధికారులు చెబుతున్నారు. అయితే, భద్రతా బలగాలే తమపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి ఊచకోతకు పాల్పడ్డాయని జేఏఏసీ నేతలు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాలో మృతుల సంఖ్య 150 నుంచి 200 వరకు ఉండవచ్చని వదంతులు వ్యాపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం కమ్యూనికేషన్ వ్యవస్థలపై ఆంక్షలు విధించడంతో వాస్తవాలను ధృవీకరించడం కష్టంగా మారింది. ఈ ఘటనపై బ్రిటన్‌లోని ప్రవాస కశ్మీరీలు పాకిస్థాన్ కాన్సులేట్ వద్ద నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పీఓకేలో బంద్ కొనసాగుతుండగా, ముజఫరాబాద్, భీంబర్, మీర్‌పూర్ వంటి ప్రాంతాల్లో పరిస్థితులు ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నాయి.

మేము 18 గంటలు కష్టపడుతుంటే హరీష్ రావు అబద్ధాలు చెబుతున్నారు

మొదటిపేజీ తరువాయి - జిల్లా చిల్వూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుంటే... హరీష్ రావు మాత్రం అబద్ధాలు ప్రచారం చేయడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. "రాష్ట్ర క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజల కోసం పనిచేస్తుంటే.. హరీష్ రావు నిత్యం అబద్ధాలు చెబుతున్నారు" అని భట్టి విమర్శించారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని దోచుకుని, దివాలా తీయించిందని ఆయన ఆరోపించారు. మరి నాడు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ ప్రభుత్వ విజయాలను ఆయన పంచుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది కాలంలోనే 76,000 ప్రభుత్వ ఉద్యోగాలు అందించిందని, రైతులకు అండగా నిలుస్తూ తడిసిన, దెబ్బతిన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తోందని తెలిపారు. అలాగే రుణమాఫీ పథకాన్ని నిలకడగా అమలు చేస్తున్నామని చెప్పారు.బీఆర్ఎస్ హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాదుల ప్రాజెక్టును తాము వేగవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం డిస్కమ్‌లకు బకాయిలు పెట్టడం వల్లే విద్యుత్ సమస్యలు వచ్చాయని, తాము ఆ బకాయిలను చెల్లిస్తూ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నామని చెప్పారు. రఘునాథపల్లిలో 230 కేవీ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు.

మమ్మల్ని కాదు, ఫ్యాక్టరీని కాపాడండి



మొదటిపేజీ తరువాయి - స్థలాన్ని సందర్శించిన కుమారస్వామి, ఈ మేరకు హామీ ఇచ్చారని చెప్పారు. కుటుంబంలో చదువుకున్న వారికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడంపై కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నిబంధనల గురించి ప్రస్తావించగా, "అవసరమైతే కేబినెట్‌కు తీసుకెళ్లైనా దీన్ని సాధిస్తాను, ఇది నా బాధ్యత" అని కుమారస్వామి స్పష్టం చేశారని లోకేష్ వివరించారు.ప్రభుత్వం కేవలం హామీలు ఇచ్చి చేతులు దులుపుకోదని, బాధితులకు శాశ్వతంగా అండగా నిలుస్తుందని లోకేష్ స్పష్టం చేశారు. ప్రమాదం జరగగానే కలెక్టర్, సీపీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. హోం మంత్రి అనిత, ఎంపీ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చారు. కేంద్ర మంత్రులు కుమారస్వామి, వర్మ కూడా వెంటనే స్పందించి పరిస్థితిని సమీక్షించారు. కుమారస్వామి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, ఈరోజు తేదీ మారేలోపే 8 మంది మృతుల కుటుంబాల అకౌంట్లలోకి తక్షణ సాయంగా రూ.25 లక్షలు జమ చేస్తాం. దీనితో పాటు పీఎఫ్, స్టీల్ ప్లాంట్ నిబంధనల ప్రకారం రావాల్సిన మిగతా పరిహారం కూడా త్వరలోనే అందిస్తాం" అని తెలిపారు.ప్రమాదం జరిగిన తీరుపై లోతైన దర్యాప్తు జరుగుతుందని లోకేష్ అన్నారు. "ఇది కింద నుంచి లీకవ్వలేదు, పైనుంచి పొంగలేదు. ద్రవ ఉక్కు బయటకు కక్కినట్లుగా ఉంది. దీని వెనుక కారణాలను నిగ్గు తేల్చేందుకు ముగ్గురు సీనియర్ అధికారులతో ఉన్నతస్థాయి కమిటీని వేశారు. వారు ఈరోజే విశాఖ వచ్చి కార్మికులతో మాట్లాడి నివేదిక సమర్పిస్తారు. నివేదిక ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయి" అని వివరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఓ సంఘటనను లోకేష్ ఉద్వేగంగా పంచుకున్నారు. "గాయపడిన శ్రీనివాస్ అనే కార్మికుడిని పరామర్శిస్తే, ఆయన తన ఆరోగ్యం గురించి కాకుండా 'అయ్యా, మమ్మల్ని కాదు, దయచేసి విశాఖ ఉక్కును కాపాడండి. లక్షలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి' అని వేడుకు న్నాడు. ఆ మాటలు కార్మికులకు ఫ్యాక్టరీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశాయి. ఆయన మాటలు నన్ను కదిలించాయి" అని అన్నారు.గతంలో వాజ్‌పేయి, చంద్రబాబు హయాంలో రూ.15 వేల కోట్ల ప్యాకేజీతో ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకున్నామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా కార్మికుల కుటుంబాలకు అదే విధంగా ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఉత్తరాంధ్రకు రానున్న భారీ పెట్టుబడుల నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, యువతకు శిక్షణ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

రానున్న రోజుల్లో ఎల్‌నినో మరింత తీవ్రరూపం



మొదటిపేజీ తరువాయి - వచ్చే సంవత్సరం వరకు ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతాయని తెలిపారు.హైదరాబాద్ నగరంలోని భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం (ఇన్‌కాయిస్) ఎల్‌నినో పరిస్థితులపై సోమవారం తాజా బులెటిన్ విడుదల చేసింది. పసిఫిక్ మహా సముద్రం తూర్పు భూమధ్య రేఖ ప్రాంతంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా పెరిగినట్లు భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవల కేంద్రం స్పష్టం చేసింది.ఎల్‌నినో ఏర్పడిన సందర్భంలో మన దేశంలో రుతు పవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే నైరుతి రుతు పవనాల్లో ఈసారి వర్షపాతం తగ్గుతుందని వెల్లడించారు. సముద్ర పర్యావరణానికి కూడా నష్టం కలుగుతుందని తెలిపారు. ఉత్తర హిందూ మహా సముద్రంలో తీవ్రమైన, దీర్ఘకాలిక సముద్ర ఉష్ణ తరంగాలు (మెరైన్ హీట్ వేవ్స్) ఏర్పడతాయని తెలిపారు. ఇవి సముద్ర పర్యావరణ సమతుల్యతను దెబ్బ తీస్తాయని, మత్స్య పరిశ్రమకు భారీ నష్టాన్ని కలిగిస్తాయని, పగడపు దిబ్బలను నాశనం చేస్తాయని వివరించారు.2024-26 మధ్య రెండు సంవత్సరాల్లో పసిఫిక్ మహా సముద్ర ఉష్ణోగ్రతలు అనేక మార్పులకు గురయ్యాయి. 2024 సంవత్సరం మే నెలలో అంతకుముందు ఉన్న సానుకూల ఉష్ణోగ్రతలు బలహీనపడి తటస్థ స్థితికి చేరుకున్నాయి. గత ఏడాది మే నుంచి నవంబర్ నెల మధ్య పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రతలు దాదాపు 3 డిగ్రీల వరకు మారాయి. 2026 ఫిబ్రవరిలో పసిఫిక్ తూర్పు, మధ్య ప్రాంతాల్లో చల్లదనం తగ్గి, సముద్ర అంతర్భాగంలో ఉష్ణోగ్రత పెరగడం మొదలైంది. గత నెల 2026 పసిఫిక్ మహా సముద్రంలోని చల్లటి ఉష్ణోగ్రతలు పూర్తిగా మాయమై, ఉపరితల, అంతర్భాగ ఉష్ణోగ్రతలు 3 డిగ్రీల కంటే అధికంగా పెరిగాయి. ఇది మధ్య పసిఫిక్ ప్రాంతంలో పూర్తి స్థాయిలో ఎల్‌నినో దశ ప్రారంభమైందని సూచిస్తోంది.

సగం తిన్న యాపిల్స్‌ను జనాల్లోకి విసిరిన డీకే శివకుమార్


మొదటిపేజీ తరువాయి - ఉన్న జనాల మధ్య విసిరారు. అభిమానులు ఆ యాపిల్స్ కోసం ఎగబడ్డారు. వీడియో కాస్తా వైరల్ కావడంతో విమర్శల పర్వం మొదలైంది. ఇది అహంకారానికి పరాకాష్ట అని, ప్రజలను అవమానించడమేనని నెటిజన్లు మండిపడ్డారు. ఐతే అభిమానులు మాత్రం తమ అభిమాన నాయకుడు పండు కొరికి ఇస్తే తప్పేంటి అని ప్రశ్నిస్తున్నారు.కర్ణాటక ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక తొలిసారి తన నియోజకవర్గానికి బయలుదేరిన డీకే శివకుమార్, ఆదివారం మెట్రో రైలులో ప్రయాణించారు. విధాన సౌధ స్టేషన్ నుంచి కనకపుర స్టేషన్ వరకు మెట్రోలో వచ్చిన డీకే, అనంతరం అక్కడి నుంచి రోడ్డుమార్గంలో వెళ్లారు. మెట్రోలో ఆయన ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు. సామాన్యులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తొద్దనే ఉద్దేశంతో తాను మెట్రో రైలులో ప్రయాణించినట్టు డీకే శివకుమార్ చెప్పారు.ఇదిలా ఉండగా, కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్‌కు సొంత నేతల నుంచే తలనొప్పులు ఎదురవుతూనే ఉన్నాయి. రామలింగారెడ్డి తిరుగుబాటు పరిష్కారమైందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించిన కొద్ది రోజులకే, ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి వెలుగులోకి వచ్చింది. శాఖల కేటాయింపులపై అసంతృప్తితో ఉన్న ఇద్దరు మంత్రులు కాంగ్రెస్ నాయకత్వంతో చర్చల కోసం ఢిల్లీకి పయనమయ్యారు. ఇందులో బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ కూడా ఉన్నారు. ఆయనకు శాఖ కేటాయించినప్పటికీ, ఇంకా తన శాఖ బాధ్యతలను అధికారికంగా చేపట్టలేదు. అయితే, ఆ శాఖలోని బెంగళూరు అభివృద్ధి అథారిటీ (బీడీఏ), బెంగళూరు మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి అథారిటీ (బీఎంఆర్‌డీఏ) వంటి కీలక విభాగాలను మాత్రం సీఎం శివకుమార్ తన వద్దే ఉంచుకున్నారు. దీనిపై అసంతృప్తిగా ఉన్న కృష్ణ బేరె సీఎం డీకే శివకుమార్‌ను కూడా కలిశారు. ఈ సమస్యపై పూర్తి పరిష్కారం వచ్చిన తర్వాతే బాధ్యతలు తీసుకుంటానని కృష్ణ బేరె చెప్పురు. స్పష్టంచేశారు. ఆ రెండింటినీ బెంగళూరు అభివృద్ధి పోర్ట్‌ఫోలియో పరిధిలోకి తీసుకురావాలని కృష్ణ బైరే గౌడ పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. బెంగళూరు, దాని పరిసర ప్రాంతాల్లో ప్రణాళిక, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఈ రెండు ఏజెన్సీలపై నియంత్రణ లేకుండా శాఖకు పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయని మంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. శాఖ విషయంలో అసంతృప్తితో ఉన్నవారితో పాటు మంత్రివర్గంలో చోటు కోసం అభ్యర్థించేందుకు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టారు. డీకేకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ కూడా ఢిల్లీకి చేరుకున్నారు.అంతకుముందు సీనియర్ మంత్రి రామలింగారెడ్డి రాజీనామా వ్యవహారం తీవ్ర కలకలం సృష్టించింది. ఆయన నీటిపారుదల శాఖ మంత్రి బాధ్యతల నుంచి వైదొలిగారు. నగరాభివృద్ధి శాఖ ఇవ్వాలని విన్నవించినా, తనకు అవగాహన లేని నీటిపారుదల శాఖ ఇచ్చారని అసంతృప్తి వ్యక్తంచేశారు. దీంతో జయనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మంత్రితో అర్ధరాత్రి సుదీర్ఘంగా చర్చలు జరిపారు డీకే శివకుమార్. అనంతరం ఈ సమస్య పరిష్కారమైనట్లు కర్ణాటక సీఎం ఐఖ శివకుమార్ తెలిపారు. ఆయన తనకు మంచి స్నేహితుడని అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. రామలింగారెడ్డి రాజీనామా అంశంపై కథలు అల్లవద్దని కర్ణాటక సీఎం సూచించారు. మరో మంత్రి కూడా కేటాయింపుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిత్వశాఖల అప్పగింత సమయంలో సీనియార్టీని పరిగణనలోకి తీసుకోలేదని మంత్రి కేహెచ్ మునియప్ప బహిరంగంగానే తన అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా కేబినెట్ విస్తరణలో మునియప్పకు ఆహార, ప్రజా పంపిణీ శాఖను కేటాయించారు. కానీ, ఆయన మాత్రం సామాజిక సంక్షేమం లేదా వ్యవసాయ శాఖ కోరుకున్నారు.

శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటితే ప్రాణాంతకమే!



మొదటిపేజీ తరువాయి - దేశవ్యాప్తంగా తీవ్రమైన వడగాల్పులు ప్రజలను వణికిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటి నమోదవుతుండటంతో ప్రజారోగ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అధిక ఉష్ణోగ్రతల కారణంగా మరణాల సంఖ్య కూడా పెరుగుతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. కేవలం ఒక్క రోజు తీవ్రమైన వేడి కారణంగా దేశవ్యాప్తంగా సుమారు 3,400 అదనపు మరణాలు సంభవించవచ్చని, అదే ఐదు రోజుల పాటు వడగాల్పులు కొనసాగితే ఈ సంఖ్య 30,000కు చేరవచ్చని ఓ అధ్యయనం అంచనా వేసింది.వైద్య నిపుణుల ప్రకారం, అధిక వేడి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు దశలవారీగా తీవ్రమవుతాయి. తొలుత కండరాల నొప్పులు, వాపులు, సొమ్మసిల్లడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీని తర్వాత అలసట, తలతిరగడం, వికారం, తీవ్రమైన చెమటలతో కూడిన 'హీట్ ఎగ్జాషన్' దశకు చేరుకుంటుంది. అత్యంత ప్రమాదకరమైన 'హీట్‌స్ట్రోక్' దశలో శరీర ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్ దాటితే, మెదడు, గుండె, కిడ్నీల వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇది మూర్ఛ, కోమా వంటి ప్రాణాంతక పరిస్థితులకు దారితీయవచ్చు.వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, గుండె జబ్బులు, అధిక రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, బయట పనిచేసే కార్మికులు ఈ వేడికి ఎక్కువగా ప్రభావితమవుతారు. పగటిపూట వేడికి అలసిన శరీరానికి ఉపశమనం లేకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా అధికంగా ఉండటం ఆరోగ్య సమస్యలను మరింత పెంచుతోంది.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. నీరు, ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్స్ మజ్జిగ, ఉప్పు కలిపిన నిమ్మరసం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. వదులుగా ఉండే లేత రంగు దుస్తులు ధరించాలి. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల మధ్య బయటకు వెళ్లడం మానుకోవాలని హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్తులో ఇలాంటి వడగాల్పుల తీవ్రత, సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుంది



మొదటిపేజీ తరువాయి - సంతోషపడే సంస్కృతి మనదని కొనియాడారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని పరిపాలన చేస్తున్నామని అన్నారు. అమెరికాలో మహి ళలకు ఓటు హక్కు వచ్చేందుకు వందల ఏళ్లు పట్టిందని, భారత్‌కు స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు ఇచ్చిన ఘనత నెహ్రూకి దక్కుతుందని తెలిపారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు.బీజేపీ పార్టీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకూ మంత్రి పదవి ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు రాజీవ్‌గాంధీ రిజర్వేషన్లు ఇచ్చారని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లకు 2013లో సోనియాగాంధీ బిల్లు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యం వస్తేనే మహిళలకు గుర్తింపు ఉంటుందని, మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును చెల్లించలేదని, మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా అని ప్రశ్నించారు. మహిళలతో పెట్టుకున్నందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిందని తెలిపారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10,500 కోట్లు చెల్లించామని స్పష్టం చేశారు.ఆడబిడ్డలు ఉచితంగా బస్సులో పక్క ఊరు వెళ్లి చదువుకుంటున్నారని, ఫ్రీ బస్సు వల్ల స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపవుట్లు తగ్గాయని తెలిపారు. అంబానీ, అదానీలకు పోటీగా పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే జిల్లా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని, హైటెక్‌సిటీ పక్కన రూ. వెయ్యి కోట్ల భూమిని మహిళా సంఘాలకు ఇచ్చామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి మహిళల చేతిలో ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన బతుకమ్మ చీరలను ఏనాడైనా మహిళలు కట్టుకున్నారా అని అడిగారు. తమ ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకుని మహిళలు ఈ సభకు వచ్చారని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే వరకు విశ్రమించనని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డికి ప్రాజెక్టులు ఏటీఎంలుగా మారాయి



మొదటిపేజీ తరువాయి - తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ అందిస్తుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్త సేకరణలో దాదాపు 50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ.. కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ఇదే క్రమంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశంలో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన ఆరోపించారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో పేదలకు అండగా
నిలుస్తున్నాం:ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



ఎల్బీనగర్ ప్రతినిధి, జూన్ 9 (వార్త సంధ్య): ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ నందు నివాసం ఉంటున్న శివకుమార్ (33 సంవత్సరాలు)కిడ్నీలకు సంబంధిత పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించక పోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి వారి వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా దరఖాస్తు చేయించారు. దీనికి సంబంధించి రెండు లక్షల రూపాయల ఎల్.ఓ.సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు కాగా బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం ద్వారా మాకు ఎంతో సంతృప్తి లభిస్తుంది. నా 40 ఏళ్ల రాజకీయ జీవితం లో ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కింది" అని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుమారుడి ఆరోగ్య సమస్య విషయంలో సుదీర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, ఆయనకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,దీప్ లాల్,ఇటికల యాదగిరి,మహ్మద్ యాసిన్,జోగు నాగేష్,బట్టు అంజయ్య, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి మహాసభకు
చండ్రుగొండ మహిళల భారీ తరలింపు



చండ్రుగొండ ప్రతినిధి, జూన్ 09:(వార్త సంధ్య) : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నేడు నిర్వహించనున్న "మహిళా శక్తి" మహాసభకు చండ్రుగొండ మండలానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, స్వయం సమృద్ధి లక్ష్యంగా చేపట్టిన మహిళా శక్తి పథకం కింద మహిళా సంఘాల యాజమాన్యంలోని 553 బస్సుల నిర్వహణను టీజీఎస్ఆర్టీసీకి అప్పగించే కార్యక్రమం నేడు జరగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొని బస్సు సర్వీసులను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ మహాసభకు చండ్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బడుగు కృష్ణవేణి ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్యల మహిళా శక్తి సంఘాల సభ్యులు హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు.

కార్పొరేషన్ చైర్మన్ కొత్త వాళ్లకి అవకాశం ఇవ్వాలి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నపము సయ్యద్ ఫసి హుస్సేన్ కార్యనిర్వాహక కార్యదర్శి వినతి




హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9 : కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తుంది మరి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుంది మరి రెండున్నర సంవత్సరాలు కూడా జులైలో ముగుస్తుంది మరి కాంగ్రెస్ పార్టీలో కొత్త వాళ్లకి కార్పొరేషన్ చైర్మన్ పదవి అవకాశం ఇవ్వాలని మరి కాంగ్రెస్ పార్టీ కి కష్టపడ్డ రెండు మూడు దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని ధర్నాలు చేస్తూ పోలీసుల లాఠీలు దెబ్బలు తింటూ జైళ్లకు వెళుతూ మరి కష్టపడ్డ వారికి కొత్త వాళ్లకి అవకాశం ఇవ్వాలని మరి గత రెండున్నర మూడు సంవత్సరాలుగా కార్పొరేషన్లు చైర్మన్లుగా ఇచ్చిన వాళ్ళకి జూలైలో ముగిస్తుంది మరి రెన్యువల్ కోసం వాళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర తిరుగుతున్నారు మళ్లీ మనకు అవకాశం ఇవ్వాలని చెప్పడం జరిగింది కావున మేము కష్టపడి కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వాళ్లకి కొత్తవారికి అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీ ని శ్రీమతి సోనియా గాంధీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడము జరిగింది మాకు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని కోరుచున్నాము మరి ఇప్పటివరకు నామినేటెడ్ పదవులు గానీ ఇవ్వలేదుఏ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టరులు కూడా పదవులు కమిటీలు వేయలేదు మరి రెండున్నర సంవత్సరాలు కావస్తుంది మరి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పరిస్థితి ఏంటి కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు మాకు ఎప్పుడు పదవులు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు కావున ముఖ్యమంత్రి ని కోరేది ఒక్కటే మా కాంగ్రెస్ కార్యకర్తలని మరి కష్టపడ్డ నాయకులని మమ్మల్ని అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను సయ్యద్ ఫసి హుస్సేన్ కోరారు

గోవుల పాట్లాటలో వృద్ధురాలి దుర్మరణం
రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా విషాదం
కొమ్ములతో పొడవడంతో అక్కడికక్కడే మృతి



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 09 (వార్త సంధ్య) : గోవులు పరస్పరం పొట్లాడుకుంటూ దూసుకొచ్చిన ఘటనలో ఓ వృద్ధురాలు దుర్మరణం చెందిన విషాద సంఘటన మణుగూరు ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం, మణుగూరు పీవీ కాలనీకి చెందిన సింగరేణి కార్మికుడి తల్లి ఇల్లందు వెళ్లేందుకు రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈ సమయంలో సమీపంలో ఉన్న రెండు గోవులు తీవ్రంగా పొట్లాడుకుంటూ ఒక్కసారిగా ఆమె వైపు దూసుకొచ్చాయి. గోవుల దాడిలో వృద్ధురాలికి కొమ్ములు గుచ్చుకోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఘటన తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.


బాలికపై అత్యాచారం.. మృత్యువుతో పోరాటం
పోక్సో కేసు నమోదు.. నిందితుడి కోసం పోలీసుల గాలింపు



భద్రాద్రి జిల్లా బ్యూరో, జూన్ 09 (వార్త సంధ్య) : ఘోర దాడికి గురైన బాలిక ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతోంది. బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఘటనపై సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని బాధితురాలి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసును అత్యంత తీవ్రంగా పరిగణించిన పోలీసులు నిందితుడైన లారీ డ్రైవర్‌పై పోక్సో (ఫూజూూ) చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు టూ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. బాధిత బాలికకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అమానుష ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. ప్రస్తుతం లారీ డ్రైవర్ల వివరాలను సేకరిస్తూ నిందితుడి కోసం విస్తృతంగా గాలింపు కొనసాగిస్తున్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది మంత్రి పొంగులేటి

చండ్రుగొండ ప్రతినిధి,జూన్ 09 (వార్త సంధ్య): అశ్వారావుపేట,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార ఉ పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు, దిశా కమిటీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ఆదివాసీ కొండరెడ్డి గిరిజన గ్రామాలైన పూసుగూడెం, కట్కూరులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులతో ముచ్చటించారు. అనంతరం పట్వారిగూడెం--పాకలగూడెం మధ్య నిర్మించనున్న బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక రైతు వేదికలో రాచూరుపల్లి, మల్లారం గ్రామాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. పట్వారిగూడెంలో పూర్తయిన





ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయుడుపేట--మొద్దులగూడెం గ్రామాల్లో రైతులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు రెడ్యాలపాడు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే మొద్దులగూడెం గ్రామంలో






ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. తదుపరి అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో పర్యటించిన మంత్రి పొంగులేటి, కొమరం భీం అర్బన్ ఎకో పార్క్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కొత్తమామిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేసి, ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, అశ్వారావుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ రమేష్, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహానికి నిలువెత్తు నిదర్శనం. మృతి చెందిన బ్యాచ్‌మేట్ కుటుంబానికి రూ.55 వేల ఆర్థిక సహాయం

మునుగోడు, :జూన్ -09 (వార్త సంధ్య): మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన జీడిమడ్ల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,ఆయనతో కలిసి చదువుకున్న,2000-2001 సహచర విద్యార్థులు తమ స్నేహబంధాన్ని మరోసారి చాటిచెప్పారు. మేము సైతం మీతో కలిసి ఉపాధ్యాయులు కూడా ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయం కష్టకాలంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.55 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రవి మరణంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిన విషయం తెలుసుకున్న క్లాస్‌మేట్లు వెంటనే స్పందించి విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తం రూ.55 వేల నగదును పోస్టాఫీస్‌లో జమ చేసి, సంబంధిత బాండ్ పత్రాన్ని రవి కుమార్తెకు అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా క్లాస్‌మేట్లు మాట్లాడుతూ,"మన మధ్య లేకపోయినా రవి జ్ఞాపకాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి. ఆయన కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా మేమంతా అండగా ఉంటాం అని తెలిపారు.చీకటిమామిడి గ్రామం విద్య, ఉద్యోగాలు, క్రీడలు, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉండటమే కాకుండా, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలోనూ ఎప్పుడూ ముందుంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.రాజకీయాలకు అతీతంగా గ్రామస్థులంతా కలిసిమెలిసి



ఉండటం ఆ గ్రామ ప్రత్యేకత అని తెలిపారు.గ్రామస్థులు, బంధువులు బ్యాచ్‌మేట్ల సేవాభావాన్ని అభినందించారు.నేటి సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని కొనియాడారు. స్నేహానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో పాంపాటి విజయకుమార్, ఎస్.కె. ముస్తఫా, అనంత నాగరాజ్ గౌడ్, ఏరుకొండ గణేష్,, మారగోని శీను,మాదగోని గణేష్,, జీడిమడ్ల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట పంటల సాగుతో భూమి సారవంతం
వ్యవసాయ సంచాలకులు బి. గోపి, ఐపఎస్

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9: వ్యవసాయ భూముల్లో సేంద్రియ కర్బన పదార్థం తగ్గిపోవడం, నేల గట్టిపడటం, నీటి నిల్వ సామర్థ్యం క్షీణించడం, రసాయన ఎరువుల వినియోగం పెరగడం వంటి సమస్యలను అధిగమించేందుకు రైతులు పచ్చిరొట్ట పంటల సాగును విస్తృతంగా చేపట్టాలని వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీ బి. గోపి, ఐఏఎస్ సూచించారు. జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట పంటలను ప్రధాన పంటలకు ముందు లేదా రెండు పంటల మధ్యకాలంలో సాగు చేసి, పూత దశలో భూమిలో కలియదున్నడం ద్వారా నేలలో సేంద్రియ కర్బన పదార్థం పెరిగి భూమి సారవంతమవుతుందని తెలిపారు. ఈ పంటలను భూమిలో కలపడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటల వేర్ల వద్ద అభివృద్ధి చెందే సూక్ష్మజీవులు గాలిలోని నత్రజనిని భూమిలో స్థిరపరచి మొక్కలకు సహజ పోషకాలను అందిస్తాయని తెలిపారు. దీంతో రసాయన ఎరువుల అవసరం తగ్గి సాగు ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని వివరించారు. మామిడి, జామ, నిమ్మ, కొబ్బరి, ఆయిల్ పామ్ వంటి పండ్ల తోటల మధ్య పచ్చిరొట్ట పంటలను సాగు చేసి వాటిని కలియదున్నడం లేదా చెట్ల చుట్టూ పరిచి ఉంచడం ద్వారా సహజసిద్ధమైన మల్చింగ్ ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో పాటు కలుపు మొక్కల పెరుగుదల తగ్గి వేర్ల అభివృద్ధి మెరుగుపడుతుందని చెప్పారు. పచ్చిరొట్ట పంటలను పూత దశకు ముందే భూమిలో కలియదున్నడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడి సుస్థిర వ్యవసాయానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.



పచ్చిరొట్ట పంటల వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు:
సేంద్రియ కర్బన పదార్థం పెరుగుతుంది
భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది
ఉపయోగకరమైన సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది
సహజ నత్రజని లభిస్తుంది
రసాయన ఎరువుల అవసరం తగ్గుతుంది
కలుపు మొక్కల నియంత్రణ జరుగుతుంది
వేర్ల పెరుగుదల మెరుగుపడుతుంది

భూసారం మరియు దిగుబడులు పెరుగుతాయి ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు పచ్చిరొట్ట పంటల ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ సంచాలకులు ఆదేశించారు. రైతులకు ప్రోత్సాహకంగా పచ్చిరొట్ట విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సంవత్సరం 1,46,330 క్వింటాళ్ల



పచ్చిరొట్ట విత్తనాలను సమకూర్చగా, అవి 11,73,688 ఎకరాలకు సరిపోతాయని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.118.88 కోట్ల సబ్సిడీని అందించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 98,226 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచగా, రైతులు 53,256 క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. పచ్చిరొట్ట విత్తనాలు అవసరమైన రైతులు సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించి పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ వివరాలను సమర్పించి ,పర్మిట్ పొంది ,సబ్సిడీపై విత్తనాలను పొందవచ్చని తెలిపారు. రైతులు పచ్చిరొట్ట పంటలను సాగు చేసి పూత దశలో కలియదున్నడం ద్వారా భూసారాన్ని పెంపొందించి, భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయ సంచాలకులు శ్రీ బి. గోపి, ఐఏఎస్ పిలుపునిచ్చారు.

డా.బి. గోపి , ఐ.ఏ.ఎస్ వ్యవసాయ సంచాలకులు
వ్యవసాయ శాఖ హైదరాబాద్ తెలంగాణ.

ప్రత్యేక ఓటర్ల జాబితా
సవరణ ప్రక్రియ విజయవంతం చేయాలి





హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)జూన్ 9 : రాష్ట్రంలో త్వరలో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ తెలిపారు. తెలంగాణలో ఈనెల 25.06.2026 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, దీనిని ప్రశాంతంగా నిర్వహించేందుకే మంగళవారం నాడు ప్రధాన ఎన్నికల కార్యాలయం (బిఆర్ కె భవన్)లో రాష్ట్రంలోని అన్ని ఎన్నికల నమోదు అధికారులకు ఈ శిక్షణ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పని చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటర్ లిస్టులో చేర్చాలని, అదేవిధంగా అనర్హులైన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంతో ఎన్నికల అధికారుల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడం, ప్రత్యేకించి ఎస్ఐఆర్‌కు సంబంధించిన బీఎల్ఓ యాప్‌తో కూడిన ఈసీఐనెట్ అప్లికేషన్‌పై వారికి సమగ్ర అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ అమలు సమయంలో ఎదురయ్యే సవాళ్లపై పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సిఇఒ సూచించారు. అనంతరం రాష్ట్ర శిక్షణ నోడల్ అధికారి బి. చెన్నయ్య, ఎస్ఐఆర్ ప్రక్రియలోని వివిధ దశలను సవివరంగా వివరించారు. పీఎం-ఐటీ శ్రీ డి. చిరంజీవి, ఈసీఐనెట్ బీఎల్ఓ యాప్‌కు సంబంధించిన సాంకేతిక శిక్షణను అందించారు. ఇందులో ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పూరించడం, ఓటర్ల మ్యాపింగ్, సేకరించలేని ఎన్యూమరేషన్ ఫారమ్‌ల వర్గీకరణ, అలాగే ఇతర అనుబంధ కార్యకలాపాల విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి శ్రీమతి ఎం. సత్యవాణి, ఐఏఎస్, మరియు ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) శ్రీ ఎ.ఎస్. చారిలతో పాటు నోడల్ అధికారులు, సంబంధిత సిబ్బంది కూడా పాల్గొన్నారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా హైదరాబాదులోని సచివాలయంలో తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు.



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9 : ఈ సమావేశంలో ఏరియాలో సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఏర్పాటుపై సమీక్షించారు. 70 శాతం నిర్మాణ పనులు పూర్తి అయిన టీచింగ్ ఆసుపత్రుల లో ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని చేపట్టిన అన్ని నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులను ఆదేశించారు. టీవీవీపీ ఆస్పత్రులలో ఇప్పటికే చేపట్టిన మైనర్, మేజర్ వర్క్స్ లను వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలన్నారు. డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నిర్మాణం అవుతున్న టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిపై చర్చించారు. నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని మంత్రి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మూడో విడత లో ప్రారంభమైన టీచింగ్ ఆసుపత్రుల నిర్మాణ పనులపై, భూసేకరణ పై చర్చించారు. నర్సింగ్ కాలేజీలు, హాస్టల్స్, టీచింగ్ హాస్పిటల్స్ నిర్మాణ పనులు, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు , మాత శిశు సంరక్షణ కేంద్రాలు, క్రిటికల్ కేర్ బ్లాక్స్ ల నిర్మాణ పనుల పురోగతి, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఏర్పాటుపై సమీక్షించారు . తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో చేపట్టిన మైనర్, మేజర్ సివిల్ వర్క్స్ తో పాటు ఆస్పత్రుల ఉన్నతీకరణ పై మంత్రి దామోదర్ రాజనర్సింహా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల బ్రాండింగ్ పై అధికారులతో చర్చించారు. వీటితోపాటు రాష్ట్రంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ల నిర్మాణాలపై సమగ్ర నివేదికను సమర్పించాలని మంత్రి ఇంజనీరింగ్ , వైద్య శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు, టి జి ఎం ఎస్ ఐ డి సి ఎండి గౌరవ్ ఉప్పల్, చీఫ్ ఇంజనీర్ శశిధర్ , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

మొహర్రం ఊరేగింపునకు విస్తృత ఏర్పాట్లు

- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)జూన్ 9 :: ఈనెల 16న జరగనున్న మొహర్రం ఊరేగింపు కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొహర్రం పవిత్ర మాసం ఏర్పాట్లపై మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మొహర్రం కార్యక్రమాలు నిర్వహించే ఆశుర్ ఖానాల వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆశుర్ ఖానాల పరిసర ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న డ్రైనేజ్, రోడ్లు మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, అన్ని చోట్ల హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని, వాటర్ బోర్డ్ అధికారులు తాగు నీటి సరఫరా చేయాలని, జి.హెచ్.ఎం.సి అధికారులు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. మొబైల్ టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొహర్రం ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు ప్రారంభం కానున్న బీబీ-కా-ఆలం పరిసరాల ప్రాంతంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆశుర్ ఖానాలకు వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీం కురేషీ, చార్మినార్, బహదూర్‌పురా, యాకత్ పురా, నాంపల్లి, కార్వాన్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు, మీర్ జుల్ఫికర్ అలీ, మహమ్మద్ ముబీన్, జాఫర్ హుస్సేన్, మాజిద్ హుస్సేన్, కౌసర్ మొహియుద్దీన్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, మీర్జా రహ్మత్ బేగ్, వక్ఫ్ బోర్డు చైర్మన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ హైదరాబాద్ మెట్రో వర్క్స్ శివరేజిబోర్డుఎండీ అశోక్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, వక్ఫ్ బోర్డు సీఈఓ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నైపుణ్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది మంత్రి మహమ్మద్ అజరుద్దీన్

మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో చారిత్రాత్మక మెగా జాబ్ మేళా

ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9 : తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మైనారిటీల సంక్షేమ శాఖ తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీఎంఎఫ్‌సీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్‌లో మెగా జాబ్ మేళా ఘనంగా ప్రారంభమైంది. ఈ మెగా జాబ్ మేళాను హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మహ్మద్ అజారుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మైనారిటీ గురుకులాల వైస్ చైర్మన్ ఫహీముద్దీన్ ఖురేషీ, మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, మెగా జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ శ్రీ ఒబేదుల్లా కొత్వాల్‌తో పాటు అన్ని విభాగాల అధికారులకు, భాగస్వామ్య సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లలో అమలుకాని అనేక కార్యక్రమాలు ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో వేగంగా అమలవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీ వర్గాల అభ్యున్నతి, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు లక్ష ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా కృషి చేస్తోందని, మైనారిటీల సంక్షేమ శాఖ మరియు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ సమన్వయంతో మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

మైనారిటీ యువత ఉపాధికి ప్రభుత్వ కట్టుబాటు

ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు తదితర అన్ని మైనారిటీ వర్గాల యువతకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. జాబ్ మేళా ఉద్దేశ్యం కేవలం ఆఫర్ లెటర్లు అందించడం మాత్రమే కాదని, ప్రతి అభ్యర్థి ఉద్యోగంలో చేరే వరకు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. "ఆఫర్ లెటర్ ఇచ్చిన దగ్గరితో మా బాధ్యత ముగియదు. అభ్యర్థి కంపెనీలో చేరే వరకు మొత్తం ప్రక్రియను మేము పర్యవేక్షిస్తాము. యువతకు ఉపాధి కల్పించడం మా బాధ్యత, మా వాగ్దానం" అని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో నిజామాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహించి మరింత మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.



నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

యువత విద్యపై దృష్టి పెట్టడంతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమాల్లో యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. "టీజీఎంఎఫ్‌సీ ద్వారా అనేక నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. యువత ఈ అవకాశాలను వినియోగించుకుని తమ ప్రతిభను పెంపొందించుకోవాలి. ఇంటర్వ్యూలలో పాల్గొని మంచి ఉద్యోగాలను సాధించాలి. కృషి, పట్టుదల, నైపుణ్యాలే విజయానికి మార్గం" అని మంత్రి అన్నారు.

మెగా జాబ్ మేళా విశేషాలు

మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ తన ఎంపానెల్డ్ ట్రైనింగ్ భాగస్వామ్య సంస్థల సహకారంతో ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించింది. విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, కెరీర్ మార్గదర్శకత్వం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ జాబ్ మేళాలో 50 నుంచి 60 వరకు ప్రముఖ కంపెనీలు మరియు హెచ్‌ఆర్ ప్రతినిధులు

పాల్గొని క్రింది రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాయి:

లాజిస్టిక్స్ - ఈ-కామర్స్,రిటైల్ - హాస్పిటాలిటీ, ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్, మాన్యుఫాక్చరింగ్ - అసెంబ్లీ, ఆటోమొబైల్ - మొబిలిటీ, నిర్మాణ - మౌలిక వసతులు, ఐటీఈఎస్ / బీపీఓ, కార్పొరేట్ అడ్మినిస్ట్రేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్ ఉ హెల్త్‌కేర్, మేనేజ్‌మెంట్ ఉ కామర్స్ సుమారు 20 శిక్షణా సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. గతంలో శిక్షణ పొందిన విద్యార్థులు, ప్రస్తుతం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు కూడా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2,000 మంది మైనారిటీ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో పెద్ది రాజు బృందం వర్షంలో కూడ అత్యంత వైభవంగా చేసిన సాంప్రదాయ మంద హెచ్చుల కథ ప్రదర్శన కార్యక్రమం



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9. : తెలంగాణ ప్రజాకళ 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా 70వ రోజు నిర్వహించిన కార్యక్రమం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. "పాల్కురికి సోమన్న మూల" వేదికపై జూన్ 9, 2026న. పెద్ది రాజు బృందం, రాజన్న సిరిసిల్లా జిల్లా, అత్యంత వైభవంగా "సాంప్రదాయ మంద హెచ్చుల కథ అంతరించిపోతున్న ప్రాచీన జానపద కళలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

మంద హెచ్చుల కథా :

సాంప్రదాయ డోలు వాయిద్యాల నడుమ, పూర్వీకుల వీరగాథలను, భక్తి పాటలను వినిపించే ప్రత్యేక కథా పఠనం. ఈ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్ సాంస్కృతిక శాఖ సలహాదారులు దినకర్ పాల్గొన్నారు. ప్రధాన కార్యక్రమానికి ముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జానపద, సామాజిక చైతన్య గీతాలతో సభను ఉత్సాహపరిచారు కళాకారులు. కార్యక్రమానికి శ్రీనివాస రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించి సభను విజయవంతంగా నడిపించారు.

ప్రజాపాలన-99లో భాగంగా బతుకమ్మ చెరువులో పారిశుద్ధ్య కార్యక్రమం



చంద్రుగొండ ప్రతినిధి, జూన్ 09 (వార్త సంధ్య) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాపాలన-99 కార్యక్రమంలో భాగంగా అయ్యన్నపాలెం బతుకమ్మ చెరువులో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ కార్యదర్శి, మల్టీపర్పస్ వర్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని చెరువు పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి సురేష్, జిల్లా నాయకుడు సారేపల్లి శేఖర్, ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, వార్డు సభ్యులు బుంగ శ్రీనివాసరావు, హసీనా, కొండ్రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు.

ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం

సీఎం సభను విజయవంతం చేయాలని గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ పిలుపు





రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో పుచ్చార్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ పనులు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన కోసం విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించి స్వాగతించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఆధ్వర్యంలో పుట్టగాళ్ల జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగళ్ల యాదయ్య, గణేష్ తదితరులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ మాట్లాడుతూ, రేపు నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేయనున్న నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో సభ ఏర్పాట్లను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

హెచ్ఎండీఏ , హెచ్‌జీసీఎల్ ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులపై పత్రికా ప్రకటన





హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9 : ముఖ్యమంత్రి చేత బాచుపల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం మరియు కొత్త మౌలిక వసతుల ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమం (ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.18ూ సమీపంలో మూసీ నదిపై ప్రధాన వంతెనల నిర్మాణం మరియు నానక్‌రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు ఓఆర్ఆర్ ఎడమ ప్రధాన రహదారి విస్తరణ) తెలంగాణ ప్రభుత్వం, హెచ్ఎండీఏ/హెచ్‌జీసీఎల్ ద్వారా నగర రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరచడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రహదారి భద్రతను పెంపొందించడం మరియు హైదరాబాద్ పశ్చిమ అభివృద్ధి కారిడార్‌లో అనుసంధానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపడుతోంది.

బాచుపల్లి ఫ్లైఓవర్

మియాపూర్ క్రాస్‌రోడ్స్ నుండి గండిమైసమ్మ వరకు సాఫీగా ట్రాఫిక్ ప్రవాహం సాగేందుకు బాచుపల్లి క్రాస్‌రోడ్స్ వద్ద హెచ్ఎండీఏ బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ ప్రాజెక్టు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదా చేయడం, రహదారి భద్రతను మెరుగుపరచడం మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి సమర్థవంతమైన అనుసంధానాన్ని అందించడం కోసం రూపొందించబడింది. ఈ ఫ్లైఓవర్ 1.30 కి.మీ. పొడవుతో, 4 లేన్ల రహదారి (17.5 మీటర్ల వెడల్పు), 19 పియర్లు/అబట్‌మెంట్‌లతో నిర్మించబడింది. అదనంగా 1.30 కి.మీ. పొడవైన రెండు లేన్ల స్లిప్ రోడ్లు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టు రూ.65.53 కోట్ల వ్యయంతో పూర్తి చేయబడింది. 2. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.18 ఏ సమీపంలో మూసీ నదిపై ప్రధాన వంతెనల నిర్మాణం హెచ్‌జీసీఎల్, ఓఆర్ఆర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్ల కోసం ప్రధాన వంతెనల నిర్మాణంతో పాటు, ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.18ూ ఇంటర్‌చేంజ్ నుండి నర్సింగి రింగ్ రోడ్ వరకు కొత్త సర్వీస్ రోడ్ నిర్మాణాన్ని సుమారు రూ.229.00 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదిస్తోంది. ప్రస్తుతం ఉన్న లో-లెవల్ కాజ్‌వేలు వరదల సమయంలో మునిగిపోవడం, నంది సర్కిల్ సమీపంలో ట్రాఫిక్ రద్దీ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెం.18ూ వద్ద తలెత్తుతున్న రవాణా సమస్యలను పరిష్కరించేందుకు ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ పనుల్లో ప్రధాన వంతెనల నిర్మాణం, అప్రోచ్ రోడ్ల ఎత్తు పెంపు, డ్రైనేజీ రక్షణ పనులు, ట్రాఫిక్ భద్రతా చర్యల ఏర్పాటు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా అన్ని కాలాల్లో నిరంతర రవాణా సౌకర్యం, ట్రాఫిక్ ప్రవాహం మెరుగుదల, రహదారి భద్రత పెంపు మరియు నర్సింగి, కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం కలుగుతుంది. పరిపాలనా అనుమతి మంజూరైంది, త్వరలోనే టెండర్లు ఆహ్వానించబడనున్నాయి.3. నానక్‌రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు ఓఆర్ఆర్ ఎడమ ప్రధాన రహదారి విస్తరణ గచ్చిబౌలి సమీపంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ మరియు అడ్డంకులను తగ్గించేందుకు హెచ్‌జీసీఎల్, నానక్‌రామ్‌గూడ నుండి గచ్చిబౌలి వరకు 1.75 కి.మీ. పొడవున ఓఆర్ఆర్ ఎడమ ప్రధాన రహదారి విస్తరణ పనులను సుమారు రూ.26.50 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతోంది. ఈ ప్రాజెక్టులో అదనపు లేన్ ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న వాహన అండర్‌పాస్‌లు కల్వర్టుల విస్తరణ, జంక్షన్‌ల అభివృద్ధి వంటి పనులు ఉన్నాయి. ఈ పనుల ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడం, వాహనాల రాకపోకలు సులభతరం కావడం, ప్రయాణ సమయం తగ్గడం, రహదారి భద్రత పెరగడం మరియు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ కారిడార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం లభిస్తుంది. ఈ ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతి మంజూరైంది. పనులను లిఎం/ఎస్ సుధాకర ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లి సంస్థకు అప్పగించారు.

రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో భక్తులకు చేనేతతో తయారు చేసిన శాలువాలే అందించాలని మంత్రి కొండా సురేఖను కలిసి వినతిపత్రం సమర్పించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత,



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9.: ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య ప్రస్తుతం అనేక దేవాలయాల్లో కృత్రిమ నూలుతో మరమగ్గాలతో, మిల్లుల్లో తయారైన శాలువాలు వినియోగిస్తున్నారని మంత్రికి వివరించిన అంజయ్య గజం అంజయ్య సూచనలను సానుకూలంగా స్వీకరించిన మంత్రి కొండా సురేఖ ఈ దిశగా గజం అంజయ్య చేస్తున్న కృషిని ప్రశంసించిన మంత్రి పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికుల పాత్ర అమూల్యమని ప్రశంస ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగం దిశగా ప్రభుత్వం పరిశీలిస్తుందని హామీ చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో భక్తులకు ఆశీర్వచనంగా చేనేత రంగం ద్వారా తయారు చేసిన శాలువాలను మాత్రమే అందించాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ చేనేత కళాకారుడు గజం అంజయ్య అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ని కోరారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ ని ఈ రోజు జూబ్లిహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేతకారులు స్వచ్ఛమైన నూలుతో తయారైన శాలువాతో మంత్రిని సత్కరించారు. యాదాద్రి, భద్రాచలం, బాసర, వేములవాడ తదితర ప్రధాన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సేవల్లో పాల్గొనే భక్తులకు అందించే శాలువాలు ప్రస్తుతం పెద్దమొత్తంలో మరమగ్గాలు, మిల్లుల్లో కృత్రిమ నూలుతో తయారవుతున్నాయని ఆయన మంత్రి సురేఖ కి వివరించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా దేవాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నిషేధిస్తున్న పరిస్థితుల్లో సింథటిక్ నూలుతో తయారైన శాలువాల వినియోగాన్ని కొనసాగించడం సముచితం కాదని తన అభిప్రాయాన్ని మంత్రి సురేఖ కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పవిత్రమైన దేవాలయాల్లో భక్తులకు అందించే శాలువాలు స్వచ్ఛమైన పత్తి లేదా పట్టు చేనేత వస్త్రాలతో తయారైతే వాటికి మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువ చేకూరుతుందని అంజయ్య మంత్రి సురేఖ కి తెలిపారు. అదే సమయంలో ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది చేనేత కార్మికులకు స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు తెలంగాణ చేనేత సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. అందువల్ల రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లో చేనేతతో తయారైన పవిత్ర శాలువాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం తగిన విధాన నిర్ణయం తీసుకోవాలని అంజయ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. గజం అంజయ్య చేసిన సూచనలు, ప్రతిపాదనలను మంత్రి కొండా సురేఖ సానుకూలంగా స్వీకరించారు. ఈ దిశగా కృషి చేస్తున్న గజం అంజయ్యను మంత్రి సురేఖ అభినందించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భారతీయ సంప్రదాయాల సంరక్షణలో చేనేత కార్మికులు పోషిస్తున్న పాత్ర అమూల్యమైనదని ఆమె కొనియాడారు. ఆలయాల్లో చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా సంప్రదాయ పరిరక్షణతో పాటు చేనేత కార్మికుల జీవనోపాధికి ఊతం లభిస్తుందని అన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యాసాధ్యాలను పరిశీలించి చేనేత రంగానికి మద్దతుగా తగిన చర్యలు చేపడతామని గజం అంజయ్యకు హామీ ఇచ్చారు. చేనేత రంగ పురోగతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.




RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

యాంత్రిక లోపమా నాసిరకం ముడిసరుకా

స్టీల్‌ప్లాంట్ ప్రమాదంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదానికి కారణాలపై అన్వేషణ

యాంత్రిక లోపంగానే కాకుండా రసాయన మార్పుల కోణం కూడా భాగమేనా



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని స్టీల్ మెల్టింగ్ షాప్-1 యూనిట్‌లో సంభవి ంచిన భారీ పేలుడు పారిశ్రా మిక వర్గాలను తీవ్ర దిగ్భ్రాం తికి గురిచేసింది. 70 నుంచి 80 అడుగుల వ్యాసార్ధ ంలో కరిగిన ద్రవ ఉక్కు ఒక్కసారిగా అగ్నిపర్ వ్తంలా బయటకు చిమ్మడం ఈ ప్రమాదం తీవ్రతకు అద్దం పడుతోంది.సోమవారం సాయంత్రం, కన్వర్టర్ ప్రక్రియ ముగిసిన తర్వాత ద్రవ ఉక్కుతో నిండిన లాడిల్-19ని కాస్టింగ్ మెషిన్-2 వైపు తరలించడానికి షిఫ్ట్ ఇన్‌చార్జ్ అనుమతి ఇచ్చారు. అయితే కంటిన్యూయస్ కాస్టింగ్ మెషిన్ వద్దకు చేరుకున్నాక, ఉక్కును బయటకు విడుదల చేయాల్సిన 'స్లైడింగ్ గేట్' సకాలంలో తెరుచుకోకపోవడమే ఈ విపత్తుకు ప్రధాన కారణంగా అనుమానిస్తున్నారు. గేట్ జామ్ అవ్వడం వల్ల లాడిల్ లోపల విపరీతమైన పీడనం పెరిగి, అది ఒక్కసారిగా పేలిపోయి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.సాధారణంగా ఉక్కు కర్మాగారాల్లో లాడిల్ పేలుళ్లకు తేమ లేదా నీటి చుక్కలు ప్రధాన శత్రువులుగా ఉంటాయి. లాడిల్ లోపల స్వల్పంగా నీరు ఉన్నా, 1600 డిగ్రీల సెల్సియస్ పైగా ఉష్ణోగ్రత ఉండే ద్రవ ఉక్కు పడగానే అది క్షణాల్లో ఆవిరిగా మారి పేలుడుకు దారితీస్తుంది. కానీ, ఈ నిర్దిష్ట ప్రమాదం ఉక్కు పోసే ప్రారంభ ప్రదేశంలో కాకుండా, కాస్టింగ్ మెషిన్ వద్దకు తరలించిన తర్వాత జరిగింది. కాబట్టి ఈ ప్రమాదానికి నీరు కారణం కాదనే నిర్ధారణకు వస్తున్నారు.ఈ ప్రమాదాన్ని కేవలం యాంత్రిక లోపంగానే కాకుండా ఉక్కు తయారీ ప్రక్రియలోని రసాయన మార్పుల కోణంలో కూడా పరిశీలించాల్సి ఉందిఅల్యూమినియం ఇంగోట్ల నాణ్యత లోపం: కరిగిన ఉక్కులో అనవసర వాయువులను తొలగించడానికి అల్యూమినియం ఇంగోట్లను కలుపుతారు. ఒకవేళ వాడిన అల్యూమినియం పరిమాణం తక్కువగా ఉన్నా, లేదా అది



నాసిరకం నాణ్యతతో కూడుకున్నదైనా వాయువులు పూర్తిగా తొలగిపోవు.సరికాని మిశ్రమానుపాతాలు: స్టీల్ తయారీలో ఫెర్రోఅలాయ్స్, అల్యూమినియం వంటివి ఖచ్చితమైన నిష్పత్తిలో కలపాలి. ఇందులో ఏ చిన్న తేడా వచ్చినా రసాయన సమతుల్యత దెబ్బతింటుంది.ఒకవేళ డీగ్యాసింగ్ ప్రక్రియ సరిగ్గా జరగకపోతే, ద్రవ ఉక్కు వేగంగా ప్రవహించే సమయంలో లోపల వాయువులు బందీ అవుతాయి. ఇవి బయటకు రావడానికి దారి లేక స్లైడింగ్ గేట్ కూడా మూసుకుపోవడంతో లాడిల్‌పై తీవ్రమైన ఒత్తిడి పడి బాంబులా పేలిపోయే అవకాశం ఉంది.బ్లాస్ట్ ఫర్నేస్ నుంచి వచ్చే వేడి లోహాన్ని కన్వర్టర్‌లోకి పంపి ఆక్సిజన్ ఊదడం ద్వారా కార్బన్, సిలికాన్, మాంగనీస్ వంటి మూలకాలను తొలగించే ప్రక్రియ నుంచి ఆర్గాన్ రిన్సింగ్ స్టేషన్‌లో నైట్రోజన్, ఆర్గాన్ గ్యాస్‌లతో ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే వరకు ప్రతి దశను క్షుణ్ణంగా తనిఖీ చేయాల్సి ఉంది. ఈ ప్రమాదం వెనుక కార్మిక నిర్లక్ష్యం ఉందా, సాంకేతిక వైఫల్యం ఉందా లేదా ముడిసరుకు నాణ్యతా లోపాలు ఉన్నాయా అనే విషయాలు సమగ్ర విచారణ తర్వాతే పూర్తిస్థాయిలో వెలుగులోకి రానున్నాయి.

విదేశీ పనిమనుషులపై తెలంగాణ పోలీసుల నిఘా

ప్రత్యేక డేటాబేస్ తయారీకి ఆదేశాలు

రాష్ట్రంలోని విదేశీ పనిమనుషుల వివరాలు సేకరించాలని తెలంగాణ పోలీసుల నిర్ణయం

ముఖ్యంగా నేపాల్‌కు చెందిన వారిపై ప్రత్యేకంగా దృష్టి

ఇటీవల పెరిగిన నేరాల నేపథ్యంలో డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు

హైదరాబాద్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి భార్య హత్యతో అప్రమత్తం

'మీ సురక్ష' కింద ఇప్పటికే 1200 మందికి పైగా నేపాలీల నమోదు



తెలంగాణలో నేపాల్ సహా ఇతర దేశాల నుంచి వచ్చి గృహ కార్మికులుగా పనిచేస్తున్న వారిపై రాష్ట్ర పోలీసులు నిఘా పెంచారు. ముఖ్యంగా నేపాలీ పనిమనుషుల వివరాలతో కూడిన సమగ్ర డేటాబేస్‌ను రూపొందించాలని డీజీపీ సీవీ ఆనంద్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో నేపాల్‌కు చెందిన కొందరు పనిమనుషులు వరుస నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో, భద్రతను పటిష్ఠం చేసేందుకు పోలీస్ యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకుంది.ఇటీవల జరిగిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో డీజీపీ ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

గత నెలలో హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో నివాసం ఉంటున్న ఓ విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్యను హత్య చేసి, నగదు, ఆభరణాలతో పరారైన కేసులో నేపాలీ పనిమనిషి, ఆమె సహచరుల ప్రమేయం ఉన్నట్లు తేలింది. మరో ఉదంతంలో, నేపాలీ దంపతులు యజమానులకు మత్తుమందు ఇచ్చి విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంతో

పోలీసులు అప్రమత్తమయ్యారు.రాష్ట్రంలో ఇప్పటికే 'మీ సురక్ష' కార్యక్రమం ద్వారా 39,000 మందికి పైగా గృహ కార్మికుల వివరాలను సేకరించగా, వారిలో దాదాపు 1,200 మంది నేపాల్‌కు చెందిన వారు ఉన్నట్లు గుర్తించారు. విదేశీ పనిమనుషుల నివాస, ఉపాధి వివరాలను పక్కాగా నమోదు చేయడం ద్వారా వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించడం సులభమవుతుందని డీజీపీ అభిప్రాయపడ్డారు. డేటా ఆధారిత పోలీసింగ్‌ను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా ఈ డేటాబేస్‌ను సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎవరైనా కొత్త వారిని పనిలో చేర్చుకునే ముందు, యజమానులు తప్పనిసరిగా వారి పూర్వాపరాలను పోలీసుల ద్వారా ధ్రువీకరించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

బీసీ 'ఏ' గ్రూపులో ముదిరాజ్ తదితర కులాలను చేర్చవద్దు

: తెలంగాణ బి.సి. (ఎ) కులాల హక్కుల పరిరక్షణ సమితి

హైదరాబాద్, బషీర్‌బాగ్, జూన్ 9 (వార్త సంధ్య): తెలంగాణ వెనుకబడిన తరగతుల (బీసీ) 'ఏ' గ్రూపులో ముదిరాజ్ మరియు ఇతర అభివృద్ధి చెందిన కులాలను చేర్చవద్దని తెలంగాణ బి.సి. (ఎ) కులాల హక్కుల పరిరక్షణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. మంగళవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సమితి ప్రతినిధులు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2024 సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ కులగణన నివేదిక ద్వారా బీసీ వర్గాల మధ్య ఉన్న అసమానతలు స్పష్టంగా బయటపడ్డాయని పేర్కొన్నారు. బీసీ వర్గాల్లో కొద్ది పెద్ద జనాభా కలిగిన కులాలు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో అధిక ప్రాతినిధ్యం పొందుతుండగా, అనేక చిన్న మరియు అత్యంత వెనుకబడిన కులాలు ఇప్పటికీ అవకాశాలకు దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీలుగా గుర్తించబడిన 183 కులాల్లో అనేక కులాల జనాభా లక్షలోపే ఉందని, కొన్ని కులాల జనాభా పదివేల మందికి కూడా చేరలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ముదిరాజ్, మున్నూరుకాపు, గౌడ్, యాదవ, పద్మశాలి వంటి అధిక జనాభా కలిగిన కులాలను బీసీ 'ఏ' గ్రూపులో చేర్చడం వల్ల ఇప్పటికే అత్యంత వెనుకబడిన కులాలకు లభిస్తున్న స్వల్ప అవకాశాలు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. బీసీ 'ఏ' గ్రూపులో ప్రస్తుతం ఉన్న పలు కులాలు తీవ్ర పేదరికం, సామాజిక





వెనుకబాటుతనం, విద్యా లోపాలతో జీవిస్తున్నాయని, వారికి రాజకీయ ప్రాతినిధ్యం కూడా దాదాపు లేదని పేర్కొన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ప్రధానంగా కొద్ది పెద్ద కులాలకే పరిమితమవుతున్నాయని, చిన్న కులాల వారికి నామినేటెడ్ పదవులు కూడా దక్కడం లేదని విమర్శించారు. తెలంగాణ సమగ్ర కులగణన ప్రకారం ముదిరాజ్ కులం రాష్ట్రంలో సుమారు 20.39 లక్షల జనాభాతో ఉన్న ప్రధాన బీసీ కులాల్లో ఒకటని, ఇతర అనేక బీసీ కులాలతో పోలిస్తే మెరుగైన సామాజిక, రాజకీయ స్థితిలో ఉందని తెలిపారు. అందువల్ల అత్యంత వెనుకబడిన కులాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముదిరాజ్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందిన కులాలను బీసీ 'ఏ' గ్రూపులో చేర్చకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం సూత్రాలకు అనుగుణంగా బీసీ 'ఏ' గ్రూపులోని అత్యంత వెనుకబడిన కులాలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని, వారి హక్కులను పరిరక్షించాలని కోరారు. ఈ సమావేశంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. బాగయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్. నరహరి, గౌరవాధ్యక్షుడు కడప శ్రీహరి, ప్రధాన కార్యదర్శి టి. నారాయణ, మహిళా కార్యదర్శి ఎ. దుర్గారాణి, ప్రచార కార్యదర్శి వడ్డబోయిన సతీష్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

ఉద్యమ బాటలో స్వర్ణకారులు

జూన్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

ఎంఆర్వోలు, ఆర్డీవోలు, కలెక్టర్లకు వినతిపత్రాల సమర్పణ

జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలకు పిలుపు

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి సమస్యల వివరాలు అందజేత

స్వర్ణకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

: రాష్ట్ర ప్రభుత్వానికి స్వర్ణకార సంఘం హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 9 (వార్త సంధ్య): స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి, కోశాధికారి గొట్టిముక్కల చంద్రశేఖర చారి



మాట్లాడారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. ఈ నెల 19, 20 తేదీల్లో మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు (ఎంఆర్వోలు), రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఆర్డీవోలకు వినతిపత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు. అలాగే జూన్ 19 నుంచి 25 వరకు ప్రతి నియోజకవర్గంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలిసి స్వర్ణకారుల సమస్యలను వివరిస్తూ వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. జూన్ 26న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించి, అదే రోజు సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్వర్ణకారులు ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. ప్రభుత్వం స్వర్ణకారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర సలహాదారులు గౌరోజు రత్నమాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామదాసు లక్ష్మణాచారి, బొడ్డుపల్లి రవి ప్రశాంత్ చారి, రాష్ట్ర కార్యదర్శులు వింజమూరి వెంకటాచారి, రాగిఫణి సతీష్ చారి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు మారోజు జంగాచారి, మండలోజు భీష్మచారి, స్వర్ణకార సంఘం నాయకులు కన్నెకంటి రామాచారి, వడుపోజు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు



తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్ను

రబీ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లలో

దేశంలోనే తెలంగాణా నెంబర్ 1

కేంద్రం లక్ష్యాలను తగ్గించినా రైతు ప్రయోజనాల

కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు

ధాన్యం కొనుగోళ్ల లో తెలంగాణా చరిత్ర సృష్టించింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను పలుమార్లు


విజ్ఞప్తి చేసినా కేంద్రం స్పందించలేదు

బీజేపీ నేతలు రైతులను తప్పుదోవ పట్టించే

ప్రయత్నం మానుకోవాలి

- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూన్ 9. : తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి జరుగుతుండగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రానికి కేటాయించే ధాన్యం సేకరణ లక్ష్యాలను క్రమంగా తగ్గిస్తూ రైతులకు అన్యాయం చేస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సహచర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, లోక్‌సభ సభ్యులు రఘువీరారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా సాగుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగా రైతుల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బీజేపీ నాయకులు కొనుగోలు కేంద్రాల యాత్రల పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, తాను పలుమార్లు కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ఆహార శాఖను, భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) అధికారులను కోరినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచాలని పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. రైతుల అవసరాలను పక్కనబెట్టి కేవలం పరిమిత లక్ష్యాలను విధించడం వల్ల రాష్ట్రంపై అదనపు భారం పడిందని అన్నారు. అయితే కేంద్రం నిర్లక్ష్యం కారణంగా రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకుని కేంద్రం నిర్దేశించిన లక్ష్యాలకు మించి భారీ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు. రబీ 2025-26 సీజన్‌లో తెలంగాణలో 65.91 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా వేయబడిందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణ లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఇప్పటివరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కొనుగోళ్ల విలువ రూ.17,917 కోట్లకు చేరుకుందని, రైతులకు నేరుగా కనీస మద్దతు ధర చెల్లించామని తెలిపారు. దేశ రబీ ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణదే 61 శాతం దేశవ్యాప్తంగా జరుగుతున్న రబీ ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ ఒక్కటే 61 శాతం వాటా కలిగి ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ 25.03 లక్షల టన్నులు కొనుగోలు చేస్తే తెలంగాణ 75 లక్షల టన్నులు కొనుగోలు చేసి దాదాపు మూడు రెట్లు అధికంగా సేకరించిందన్నారు. రబీ ధాన్యం కొనుగోళ్లలో దేశంలో నంబర్-1 రాష్ట్రంగా తెలంగాణ నిలవడం రైతుల కృషి, ప్రభుత్వ సమర్థ ప్రణాళికల ఫలితమని పేర్కొన్నారు. ఖరీఫ్, రబీ సీజన్లను కలిపి 2025-26 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రాష్ట్ర చరిత్రలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనూ అత్యున్నత రికార్డు నమోదు చేసిందన్నారు. మొత్తం 295 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య ఉత్పత్తిలో 147 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి రైతులకు రూ.35,077 కోట్ల కనీస మద్దతు ధర చెల్లించామని చెప్పారు. 25.20 లక్షల రైతు లావాదేవీలు విజయవంతంగా పూర్తయ్యాయని వివరించారు. రైతు ఇంటి వద్దకే కొనుగోలు సేవలు అందించాలనే లక్ష్యంతో ఖరీఫ్‌లో 8,448 కొనుగోలు కేంద్రాలు, రబీలో 8,575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 4,850 కేంద్రాలు మాత్రమే ఉండగా తెలంగాణలో వాటికంటే 1.7 రెట్లు ఎక్కువ కేంద్రాలు పనిచేశాయని చెప్పారు. గత రెండు సంవత్సరాల్లోనే 3,000కుపైగా కొత్త కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలో రబీ ధాన్యం ఉత్పత్తి 28 శాతం పెరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు లక్ష్యాన్ని 79 లక్షల టన్నుల నుంచి 52 లక్షల టన్నులకు తగ్గించిందని మంత్రి విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అదనంగా 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.16,645 కోట్ల మద్దతు ధర చెల్లించిందన్నారు. కొనుగోళ్ల కోసం మొత్తం 20.86 కోట్ల గన్నీ సంచులను సిద్ధం చేశామని, వాటిలో 18.75 కోట్ల సంచులను వినియోగించినప్పటికీ ప్రస్తుతం 2.11 కోట్ల సంచులు నిల్వలో ఉన్నాయని తెలిపారు. గన్నీ సంచుల కొరత లేదని స్పష్టం చేశారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఆదుకున్నాం అకాల వర్షాలతో తడిసిన 12,557 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రత్యేక చర్యల ద్వారా బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించి రైతులను ఆదుకున్నామని మంత్రి తెలిపారు. ఆ ధాన్యానికి 12 గంటల వ్యవధిలోనే మద్దతు ధర చెల్లించి రైతులను నష్టాల నుంచి కాపాడామని చెప్పారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో మహిళా స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషించాయని మంత్రి కొనియాడారు. ఐకేపీ, పీఏసీఎస్ తదితర సంస్థల ద్వారా 147 లక్షల టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని, వారికి రూ.470.40 కోట్ల కమిషన్ లభించిందని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ ఆరోపణలు చేయడం మానుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణ రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు.



RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

బెల్లంముక్కతో ఎన్నో సమస్యలు దూరం

వీటితో కలిపి తింటే సూపర్ బెనిఫిట్స్!

బీపీ, రక్తహీనత, అజీర్తి నెలసరి సమస్యలకు చెక్

విటమిన్లతో పాటు అనేక ఖనిజాలు పుష్కలం!



జీర్ణ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే బెల్లం తినాల్సిందే! మలబద్ధకం సమస్య వేధిస్తోందా? దానికీ బెల్లమే పరిష్కారం! నెలసరి నొప్పులతో బాధపడుతున్నారా? బెల్లం ఉందిగా! ఇలా చెప్పుకుంటూ పోతే బెల్లం తింటే నయం కాని అనారోగ్యమంటూ ఉందదంటే అది అతిశయోక్తి కాదని నిపుణులు చెబుతుంటారు. అయితే ఈ బెల్లాన్ని నేరుగా కంటే కొన్ని పదార్థాలతో కలిపి తీసుకుంటే దాని సుగుణాలు రెట్టింపు అవుతాయంటున్నారు. ఫలితంగా ఆయా ఆరోగ్య సమస్యల్ని తగ్గించడంలో బెల్లం మరింత ప్రభావవంతంగా పని చేస్తుందని వెల్లడిస్తున్నారు. అజీర్తి దగ్గర నుంచి ఆకలిని అదుపు చేసే దాకా, నెలసరి సమస్యల్ని తగ్గించడం నుంచి చనుబాలు ఉత్పత్తి చేసే దాకా ఇలా ప్రతి ఒక్కటీ బెల్లంతో ముడిపడి ఉంటుందని వివరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బెల్లాన్ని ఏయే పదార్థాలతో కలిపి తీసుకుంటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయో ఇప్పుడు తెలుసుకుందాం.బెల్లంలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఎన్నో ఖనిజాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బి-కాంప్లెక్స్, సి, డి 2, ఇ వంటి విటమిన్లు నిండి ఉన్న బెల్లాన్ని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయని వెల్లడిస్తున్నారు. దీని వల్ల బీపీని అదుపు చేయడం, శరీరానికి తక్షణ శక్తిని అందించడం, నెలసరి నొప్పుల నుంచి ఉపశమనం కలిగించడం, రక్తహీనతను తగ్గుతుందని వివరిస్తున్నారు.

బెల్లం నెయ్యి

ఈ రెండూ కలిపి తీసుకుంటే మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు. బెల్లంంధని యాలు: ఇలా తీసుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావం, నొప్పుల నుంచి విముక్తి పొందచ్చు. ఇంకా స్పాటింగ్ మాత్రమే అవుతోందని బాధపడే వారికి ఆ సమస్య తగ్గి ఎప్పటిలాగే పిరియడ్స్ ప్రారంభమవుతాయట.

బెల్లం సోంపు

ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. అంతేకాకుండా దంతాలపై పాచి పేరుకుపోకుండా చూసుకోవచ్చు.

బెల్లం మెంతులు

ఇలా రెండు కలిపి తీసుకుంటే జుట్టు ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. కుదుళ్లు దృఢంగా మారడమే కాకుండా.. తెల్ల జుట్టు రాకుండా జాగ్రత్తపడచ్చు.

బెల్లం గోంద్

ఎముకల్ని దృఢంగా చేయడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ చక్కగా ఉపకరిస్తుందని నిపుణులు అంటున్నార. అలాగే పాలిచ్చే తల్లులు తీసుకుంటే చనుబాలు పుష్కలంగా ఉత్పత్తి అవుతాయని తెలిపారు.

బెల్లం అలీవ్ గింజలు

మనం తీసుకునే ఆహారంలోని ఫోలికామ్లం, ఐరన్‌ను శరీరం త్వరగా గ్రహించేందుకు ఈ ఫుడ్ కాంబినేషన్ తోడ్పడుతుందని తెలిపారు. ఇక చర్మంపై ఏర్పడిన పిగ్మెంటేషన్‌ని తగ్గించడంతో పాటు జుట్టు పెరుగుదలకూ దోహదం చేస్తుందని వివరించారు.

బెల్లం నువ్వులు

ఈ రెండింటిని కలిపి తినడం వల్ల దగ్గు, జలుబు, ఫ్లూ వంటివి దరిచేరకుండా కాపాడుతుంది.

బెల్లంంపల్లీలు

శరీరంలో సత్తువను పెంచడానికి, ఆకలిని అదుపు చేయడానికి, ఆహారపు కోరికల్ని తగ్గించడానికి ఈ ఫుడ్ కాంబినేషన్ అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు.

బెల్లంంపసుపు: ఈ రెండూ కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని చెబుతున్నారు.

బెల్లంంశొంఠి పొడి: వీటిని కలిపి తినడం వల్ల జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు. ఇంకా శరీరంలోని వాపును తగ్గించడానికి ఇది దోహదం చేస్తుంది.

'ఇవి తింటే యూరిక్ యాసిడ్ తగ్గిపోతుంది'

బెస్ట్ రిజల్స్ కోసం ఎప్పుడు తినాలి ?

ఈ 6 పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ తగ్గతుందట!

ఎలా తీసుకుంటే మంచి లాభాలు ఉంటాయో తెలుసా ?

ఈ మధ్య కాలంలో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ లెవల్స్ పెరగడం వల్ల నొప్పితో పాటు గౌట్, కిడ్నీలో రాళ్లు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో అనేక మందులతో పాటు ఆహార నియమాలు పాటిస్తుంటారు. అయితే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి తప్పించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్?ఫ్లమేటరీ గుణాలు.. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటి వాటిని ఎప్పుడు, ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.యూరిక్ యాసిడ్ఎలా ఏర్పడుతుంది.మనం రోజూ తీసుకునే ఆహారంలోని ప్రొటీన్ల నుంచి ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం చెంది యూరిక్ యాసిడ్‌గా ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన యూరిక్ యాసిడ్ ఎప్పటికప్పుడూ మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ కొన్ని సందర్భాల్లో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉత్పత్తి కాగా, అంతే స్థాయిలో మూత్రం ద్వారా సరిగ్గా బయటకు వెళ్లనప్పుడు సమస్య వస్తుంది. యూరిక్ యాసిడ్ విసర్జన సరిగ్గా జరగక అది రక్తంలోని నిలిచిపోతుంది. అలా నిలిచిపోయిన యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోయి హైపర్? యూరిసిమియాకు దారి తీస్తుంది.



వాల్ నట్స్ : ఇందులో పుష్కలంగా ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ వాపు, నొప్పిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంకా యూరిక్ యాసిడ్‌ను తొలగించి కిడ్నీ పనితీరును మెరుగపరచడంలోనూ సాయపడుతుందని వెల్లడిస్తున్నారు.2-3 వాల్ నట్స్‌ను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. అనంతరం పరగడుపునే తినవచ్చని లేదా స్మూతీలు, సలాడ్?తో పాటు తీసుకోవాలని చెబుతున్నారు.

పిస్తా : పిస్తాల్లో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి యూరిక్ యాసిడ్, వాపు పెరిగేందుకు కారణమైన ఆక్సిడేటివ్ స్ట్రెస్‌తో పోరాడుతుందని వివరిస్తున్నారు. ఇంకా ఇందులోని ఆరోగ్యకరమైన పోషకాలు జీర్ణక్రియను మెరుగపరచడంలో సాయపడతాయని తెలిపారు.సుమారు 15 పిస్తాలను ఉదయాన్నే తినాలని చెబుతున్నారు. అయితే, వీటిని వేయించకుండా, ఎలాంటి ఉప్పు లేకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉప్పుతో తీసుకుంటే కిడ్నీ పనితీరుపై చెడు ప్రభావం చూపిస్తుందని తెలిపారు.

బాదం : బాదంలో జీర్ణక్రియను పెంచే, యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను అదుపులో పెట్టే మెగ్నీషియం పోషకాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది శరీరంలోని యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును పెంచుతుందని వివరిస్తున్నారు.5-6 బాదంను రాత్రి పూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే వాటి పొట్టును తీసి ఖాళీ కడుపుతో తినాలని చెబుతున్నారు. అలా తినలేకపోతే మిక్సీ పట్టి పాలల్లో లేదా ఓట్ మీల్‌లో కలిపి తాగాలని అంటున్నారు.

జీడిపప్పు : మెగ్నీషియంతో పాటు హెల్దీ ఫ్యాట్ లభించే అద్భుతమైన పదార్థాల్లో జీడిపప్పు ఒకటి. ఇవి వాపును తగ్గించడంతో పాటు జీర్ణక్రియను పెంచడంలో సహాయ పడతాయని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఇందులో ప్యూరిన్స్ తక్కువగా ఉండడం వల్ల యూరిక్ యాసిడ్ అదుపులో ఉంటుందని వివరిస్తున్నారు. ఉదయాన్నే 4-5 జీడిపప్పులను ఎలాంటి ఉప్పు లేకుండానే తినాలని చెబుతున్నారు. వీలైతే ఇతర నట్స్‌తో తీసుకుంటే సమతుల పోషకాలు అందుతాయని తెలిపారు.

డేట్స్ (ఖర్జూర) : ఇందులో ఫైబర్, పొటాషియం లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రెండూ యూరిక్ యాసిడ్‌ను బయటకు పంపడంతో పాటు కిడ్నీ పనితీరును మెరుగుపరుస్తాయని అంటున్నారు. ఇంకా సహజంగానే శక్తిని పెంచేలా చేస్తుందని వివరిస్తున్నారు.ఉదయాన్నే 1-2 డేట్స్ నేరుగానే తినాలని లేదా స్మూతీలు, సలాడ్‌లో కలిపి తీసుకోవచ్చని చెబుతున్నారు.


బ్రెజిల్ నట్స్ : ఇందులో వాపును తగ్గించే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్న సెలీనియం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ఇంకా ఇది యూరిక్ యాసిడ్?ను బయటకు పంపి కిడ్నీలు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని వివరిస్తున్నారు.రోజూ 1-2 బ్రెజిల్ నట్స్ తినాలని.. అతిగా తింటే సెలీనియం శరీరానికి హానికరమని అంటున్నారు. ఉదయాన్నే నేరుగా లేకపోతే గ్రైండ్ చేసి తీసుకోవచ్చని చెబుతున్నారు.ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

షుగర్ పేషెంట్లు ఈ 6 పండ్లను అసలు తినకూడదట!

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువుంటే షుగర్ లెవల్స్ పెరుగుతాయట!

ఇవి ఎక్కువగా ఉండే పండ్లు

ప్రతి రోజు పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. కానీ, మధుమేహంతో బాధపడే వారు మాత్రం పండ్లు తినాలంటే భయపడుతుంటారు. పండ్లలో చక్కెరస్థాయి ఎక్కువగా ఉంటుందని.. వాటిని తింటే రక్తంలో షుగర్ స్థాయిలు పెరుగుతాయని భయపడుతుంటారు. ముఖ్యంగా కొన్ని పండ్లను తీసుకుంటే మాత్రం చక్కెర స్థాయిలు పెరుగుతాయని



నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2002లో అనే అధ్యయనంలోనూ ఈ విషయం తేలింది. ఈ నేపథ్యంలోనే ఆ పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మనం రోజూ తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అంటుంటారు. తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 56-69 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌గా విభజిస్తుంటారు. అయితే, మధుమేహం ఉన్నవారు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తినాలని నిపుణులు సూచిస్తున్నారు. మధ్యస్థ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న పండ్లను తక్కువగా తింటే మంచిదని సలహా ఇస్తున్నారు. (రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి)

పుచ్చకాయ : వేసవిలో వచ్చే పుచ్చకాయలో అనేక పోషకాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇందులో 72-80 వరకు గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని.. ఫలితంగా ఎక్కువ షుగర్ స్థాయిలు ఉంటాయని తెలిపారు. అందుకే దీనిని వీలైనంత తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

అరటి: సీజన్?తో సంబంధం లేకుండా ఉండే అరటిలో పండిన శాతం ఆధారంగా గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని వెల్లడిస్తున్నారు. అరటి కాయలో 42-62 వరకు ఉంటుందని.. పండిన తర్వాత ఇంకా ఎక్కువగానే ఉంటుందని వివరిస్తున్నారు. అందుకే వీటిని తక్కువగా తినాలని సూచిస్తున్నారు.

పైనాపిల్: ఇందులో సహజసిద్ధమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా ఇది తిన్న వెంటనే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. అందుకే తక్కువ మోతాదులో తినాలని సూచిస్తున్నారు.

మామిడికాయ: వేసవిలో మాత్రమే లభించే మామిడికాయ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం ఉంటుంది. దీంతో ఎక్కువగా తింటుంటారు. ఇందులో 51-60 గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుందని, ఫ్రక్టోజ్, సూక్రోజ్ శాతం సైతం అధికంగా ఉంటుందని చెబుతున్నారు. చక్కెర స్థాయిలు పెరగకుండా ఉండాలంటే దీనిని తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

ద్రాక్ష: ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుందని.. కానీ చిన్నగా ఉండడం వల్ల ఎక్కువగా తీసుకుంటామని అంటున్నారు. ఫలితంగా చక్కెర స్థాయిలు పెరుగుతాయని చెబుతు న్నారు. అందుకే వీలైనంత తక్కువగా ద్రాక్షను తినాలని సూచిస్తున్నారు.

చెర్రీలు: చెర్రీల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయిలు రకరకాలుగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. వీలైనంత తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచ నలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

ఇవి తింటే స్ట్రోక్ వచ్చే ఛాన్స్ తక్కువట



మీకు 30 ఏళ్లు దాటాయా? అయితే మీరు తినే ఆహారంలో ఈ పదార్థాలు చేర్చుకుంటే మంచిదట! వీటిని మీ డైట్?లో జతచేసుకోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువని నిపుణులు చెబుతున్నారు. మన జీర్ణవ్యవస్థకు మెదడు ఆరోగ్యానికి మధ్య సంబంధం ఉందని 18వ శతాబ్దంలోనే శాస్త్రవేత్తలు కనిపెట్టారు. ఈ నేపథ్యంలోనే వాటిపైన మరింత అధ్యయనం చేశారు. ఇందులో భాగంగా జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా.. మెదడు ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో పరిశీలించారు. ఇందులో శరీరంలోని రెండు ప్రధాన భాగాలైన జీర్ణవాహిక, కేంద్ర నాడీ వ్యవస్థ మధ్య పరస్పర కమ్యూనికేషన్ జరిగినట్లు తేల్చారు. ప్రోబయాటిక్స్ గుణాలున్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండి మెదడును రక్షిస్తుందని వెల్లడించారు.మరోవైపు జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవులు, మంచి బ్యాక్టీరియా సంఖ్య పెరగడం వల్ల దీర్ఘకాలంలో స్ట్రోక్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తేల్చారు. 2025లో అనే అధ్యయనంలో తేలింది. ఈ నేపథ్యంలోనే జీర్ణవ్యవస్థ, మెదడు మధ్య ఉన్న సంబంధంపై చైనాకు చెందిన ఫుడాన్ యూనివర్సిటీ పరిశోధకులు అధ్యయనం చేశారు. నేషనల్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ ఎగ్జామినేష్ సర్వేలోని డేటాను సేకరించి పరిశీలించారు. ఇందులో 20ఏళ్లు దాటిన వివిధ ప్రాంతాలు, వివిధ ఆహారపు అలవాట్లు ఉన్న 48,677 మంది వివరాలు సేకరించారు. వీరికి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని పెంచే అవకాడోలు, బ్రకోలీ, కాఫీ, శనగలు, క్రాన్?బెర్రీలు, డెయిరీ పదార్థాలు, సోయా, తృణధాన్యాలు ఆధారంగా ఎక్కువ స్కోర్లు ఇచ్చారు. దీంతో పాటు ప్రాసెస్ చేసిన ఆహారం, మాంసం తీసుకున్నవారికి తక్కువ స్కోర్లు ఇచ్చి విభజించారు. ఇందులో 20-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో ఎలాంటి మార్పులను గమనించలేదని పరిశోధకులు వెల్లడించారు. అదే 30 ఏళ్లు దాటినవారిలో జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటే.. స్ట్రోక్ వచ్చే అవకాశం తగ్గినట్లు కనిపెట్టారు. ముఖ్యంగా ఆకుకూరలు, వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారం తినేవారిలో స్ట్రోక్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం తక్కువని తెలిపారు.మరోవైపు జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా లేకపోవడం వల్ల స్ట్రోక్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని 2022లో అధ్యయనంలో తేలింది. జీర్ణవ్యవస్థలోని సూక్ష్మజీవుల సమతుల్యంగా లేకపోవడం వల్ల హైపర్ టెన్షన్, డయాబెటిస్, ఊబకాయం, జీర్ణక్రియ సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇవన్నీ దీర్ఘకాలంలో స్ట్రోక్?కు దారితీసే ప్రమాదం ఉందని వివరించారు. అధిక రక్తపోటు, అధిక చక్కెర స్థాయిల, జీర్ణక్రియ సమస్యల వల్ల మెదడులో రక్తం గడ్డకట్టే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

రోజూ ఇవి వాడితే కిడ్నీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్

పెయిన్ కిల్లర్స్ అతిగా వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్

కిడ్నీలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలివే




మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు ఒకటి. ఆహారం జీర్ణమయ్యే సమయంలో ఏర్పడే మలినాలు, శరీరంలో జరిగే జీవక్రియలో ఏర్పడే వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడూ తొలగించి ఆరోగ్యంగా ఉండేలా కిడ్నీలు సాయంచేస్తాయి. అయితే, ఇటీవల కాలంలో అనేక కారణాల వల్ల చాలా మంది కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం సరైన ఆహారం తీసుకోకపోవడం, అధిక రక్తపోటు అని చాలా మంది అనుకుంటారు. కానీ, రోజూవారీ జీవితంలో ఉపయోగించే కొన్ని వస్తువుల వల్ల కూడా మన మూత్ర పిండాలు దెబ్బతింటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.ఫెయిర్ నెస్ క్రీములు: చాలా మంది ఉపయోగించే ఫెయిర్ నెస్ క్రీముల వల్ల కిడ్నీలు దెబ్బతింటాయని నిపుణులు అంటున్నారు. ఇందులో మెలనిన్ ఉత్పత్తిని అడ్డుకునేందుకు వాడే హానికారక మెర్కురీ అధికంగా ఉంటుందని.. దీనిని చర్మం గ్రహించడం వల్ల శరీరంలోకి చేరి కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని వెల్లడించారు. దీర్ఘకాలం పాటు మెర్కురీతో కూడిన సౌందర్య ఉత్పత్తులను వాడడం వల్ల కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకోసమే ఇలాంటి ఉత్పత్తులు కొనేముందు అందులోని పదార్థాలను చూడాలని.. అవసరమైతే డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు.

హెర్బల్ సప్లిమెంట్లు : హెర్బల్ సప్లిమెంట్లను పార్మా మందులకు ప్రత్యామ్నాయంగా భావిస్తుంటారు చాలా మంది. అయితే, వీటిపై నేచురల్, హెర్బల్ అని పెట్టినా సరే.. సరిగ్గా పరీక్షించకపోవడం వల్ల కొన్ని ఉత్పత్తుల్లో హానికారక రసాయనాలు కలిపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఆర్సనిక్, లెడ్, మెర్కురీ వంటి విషపూరిత పదార్థాలను వాడడం వల్ల అవి శరీరంలో పేరుకుపోయి కిడ్నీలను దెబ్బతీస్తాయని తెలిపారు. అందుకే హెర్బల్ ఉత్పత్తులను వాడే ముందు డాక్టర్లను సంప్రదించాలని.. మంచి పేరున్న బ్రాండ్ ఉత్పత్తులను వాడాలని సూచిస్తున్నారు.

పెయిన్ కిల్లర్స్ : మనలో చాలా మంది తల, కండరాల నొప్పులు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనప్పుడు నేరుగా షాపునకు వెళ్లి పెయిన్ కిల్లర్స్ తీసుకుంటారు. అయితే, ఈ మందులు స్వల్పకాలం నొప్పిని తగ్గించినా.. దీర్ఘకాలంలో అనేక ఇబ్బందులను తెస్తాయని నిపుణులు వెల్లడించారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు. వీటిని తరచూగా తీసుకోవడం వల్ల కిడ్నీలకు రక్త సరఫరాను తగ్గి ఫలితంగా కిడ్నీలు ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.

గ్రీన్ టీ : ప్రపంచంలోనే ఆరోగ్యకరమైన పానీయాల్లో గ్రీన్ టీకి ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ల వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటుంటారు. కానీ, గ్రీన్ టీని ఎక్కువగా తాగడం వల్ల (రోజుకు అర లీటర్ కంటే ఎక్కువ) కిడ్నీలు ఫెయిల్ అవుతాయని మీకు తెలుసా? ఇందులో ఉండే ఆక్సలెట్స్.. క్యాల్షియంతో కలిసి కిడ్నీలో రాళ్లు ఏర్పడేలా చేస్తాయని వెల్లడించారు. అలా అని మొత్తంగా గ్రీన్ టీని మానేయాల్సిన అవసరం లేదని.. కానీ ఎక్కువ మోతాదులో తీసుకోకూడదని సూచిస్తున్నారు. మీకు ఇప్పటికే కిడ్నీలో రాళ్లు సమస్య ఉంటే తక్కువ మోతాదులో తాగాలని సలహా ఇస్తున్నారు.

ప్రొటీన్ సప్లిమెంట్లు : పోషకాహార లోపం ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు వ్యాయామంలో భాగంగా ప్రొటీన్ సప్లిమెంట్లను తీసుకుంటారు. కండరాలు పెరగడానికి చాలా మంది పౌడర్లు, షేక్స్ తీసుకుంటారు. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల కిడ్నీలపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మనం తీసుకునే ప్రొటీన్లను ఫిల్టర్ చేసే బాధ్యత కిడ్నీలపై ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రొటీన్లు ఎక్కువగా తీసుకోవడం వల్ల వాటిని ఫిల్టర్ చేయలేక కిడ్నీపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయని వివరించారు. అందుకే వీటిని మరీ ఎక్కువగా కాకుండా.. తగిన మోతాదులో తీసుకోవాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.హెయిర్ స్ట్రెయిటెనింగ్ ఉత్పత్తులు: కొంతమంది తరచూగా హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుకుంటారు. ఇందుకోసం మార్కెట్లో దొరికే కొన్ని ఉత్పత్తులను వాడుతుంటారు. అయితే, ఇందులో ఉండే గ్లైయాక్లాలిక్ యాసిడ్ చర్మం ద్వారా శరీరంలోకి చేరి కిడ్నీలను దెబ్బ తీస్తాయని వెల్లడిస్తున్నారు.



ఎల్‌పీజీ వినియోగదారులకు బిగ్ షాక్ సబ్సిడీ రీఫిల్స్ సంఖ్య భారీగా తగ్గింపు



వారికి ఇక నాలుగు సిలిండర్లకే సబ్సిడీమధ్యప్రాచ్యంలో (పశ్చిమ ఆసియా) కొనసాగుతున్న తీవ్ర సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఎల్‌పీజీ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద లబ్ధిదారులకు ప్రభుత్వం ఏటా అందించే రాయితీ ఎల్‌పీజీ రీఫిల్‌ల సంఖ్యను 9 నుండి 4కు తగ్గించింది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ప్రవీణ్ ఖనూజా వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉజ్వల వినియోగదారులకు ఏడాదికి మొదటి నాలుగు సిలిండర్లపై మాత్రమే ఒక్కో సిలిండర్‌కు రూ. 300 చొప్పున సబ్సిడీని పరిమితం చేశారు. ఈ అదనపు రాయితీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ (ఐడీ) అవుతుందని, దీని ద్వారా దేశంలోని 10.58 కోట్లకు పైగా కనెక్షన్లకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. చమురు మంత్రిత్వ శాఖ అధికారిక లెక్కల ప్రకారం.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలు మండిపోతుండటంతో, గృహ వినియోగ 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ యొక్క వాస్తవ ధర రూ. 1,600 దాటింది. అయితే, సౌదీ సీపీ బెంచ్‌మార్క్ ఆధారంగా అసలు ధర రూ. 1,600 పైగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ూవీజం) మార్కెట్లో ఒక్కో సిలిండర్‌పై రూ. 700 తక్కువ వసూలు చేస్తున్నాయి. దీనివల్ల సాధారణ వినియోగదారులు సైతం ప్రస్తుతం కేవలం రూ. 942 మాత్రమే చెల్లిస్తున్నారు. ఇటీవల గృహ వినియోగ గ్యాస్‌పై రూ. 29 పెంచినప్పటికీ, ఉజ్వలేతర (సాధారణ) వినియోగదారులకు సిలిండర్‌కు రూ. 700, అలాగే ఉజ్వల లబ్ధిదారులకు రూ. 1,000 చొప్పున పరోక్ష సబ్సిడీలు అందడం కొనసాగుతోందని అధికారులు వివరించారు. 0:05 ఈ రాయితీల లెక్కింపును పరిశీలిస్తే.. ఉజ్వల వినియోగదారులకు లభించే మొదటి 4 సిలిండర్ల ప్రభావవంతమైన ధర రూ. 642 గా ఉంటుంది, ఇది అంతర్జాతీయ వాస్తవ ధరపై సుమారు 60 శాతం తగ్గింపునకు సమానం. అదేవిధంగా, నాన్-పిఎమ్‌యువై (సాధారణ) వినియోగదారులకు లభించే రూ. 942 ధర, అంతర్జాతీయ మార్కెట్ ధరపై సుమారు 45 శాతం తగ్గింపుతో లభిస్తోంది. ూశ్రీంశీ =ఋుః దేశ ఇంధన మార్కెట్‌లో మారుతున్న ట్రెండ్‌లు.. పెట్రోల్‌కు పెరుగుతున్న డిమాండ్.. మరి వినియోగం ఎందుకు తగ్గింది? ఒక వినియోగదారుడు ఉజ్వల పరిధిలోకి వచ్చినా, రాకపోయినా రూ. 1,600 ఖరీదు చేసే సిలిండర్‌ను రూ. 942 కే పొందుతున్నారంటే, అది చమురు సంస్థలు భరిస్తున్న పరోక్ష రాయితీనే అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి తోడు ఉజ్వల వినియోగదారులకు లభించే రూ. 300 అదనపు సబ్సిడీతో కలిపి వారికి మొత్తంగా రూ. 1,000 ప్రయోజనం దక్కుతోంది. అయితే, ఈ భారీ సబ్సిడీల భారం చమురు మార్కెటింగ్ కంపెనీలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం, గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దేశీయ ఎల్‌పీజీపై చమురు సంస్థల సంచిత వసూళ్ల లోటు భారీగా పెరిగి రూ. 60,000 కోట్లకు చేరుకుంది. అంతకుముందు ఏడాది ఇది రూ. 41,338 కోట్లుగా మాత్రమే ఉండేది. ఈ భారీ లోటు నుండి కంపెనీలను ఆదుకోవడానికి కేంద్ర మంత్రివర్గం రూ. 30,000 కోట్ల నష్టపరిహార ప్యాకేజీని ఆమోదిం చింది. ఎల్‌పీజీతో పాటు డీజిల్‌పై లీటరుకు రూ. 30, పెట్రోల్‌పై లీటరుకు రూ. 6 చొప్పున ఆయిల్ కంపెనీలు తక్కువ వసూళ్లు చేస్తుండటంతో, వాటి రోజువారీ నష్టాలు ఏకంగా రూ. 600-700 కోట్లకు చేరుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో ఎల్‌పీజీ అవసరాల కోసం ఉపయోగించే 50:50 ప్రొపేన్-బ్యూటేన్ మిశ్రమం యొక్క అంతర్జాతీయ ధరలను పరిశీలిస్తే, ఈ సంక్షోభం ప్రారంభం కాకముందు ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సౌదీ కాంట్రాక్ట్ ధర (ఖూ) టన్నుకు సుమారు ఐ543 గా ఉండేది. అయితే, ఫిబ్రవరి చివరి వారంలో 'హోర్ముజ్ జలసంధి' మూసివేతకు గురికావడంతో మధ్యప్రాచ్య గల్ఫ్ దేశాల నుండి ఎగుమతులు నిలిచిపోయాయి. ఈ సరఫరా అంతరాయం తర్వాత ఏప్రిల్‌లో నిర్ణయించిన మొదటి కాంట్రాక్ట్ ధర ఏకంగా టన్నుకు ఐ775 కు పెరిగింది (ఇందులో ప్రొపేన్ ధర ఐ750, బ్యూటేన్ ధర ఐ800 గా ఉన్నాయి). తాజా అధికారిక డేటా ప్రకారం, జూన్ నెలలో ఈ ధర టన్నుకు ఐ790 కి మరింతగా పెరిగింది. ఈ విధంగా పశ్చిమ ఆసియా సంక్షోభానికి ముందున్న ఫిబ్రవరి నాటి పరిస్థితులతో పోలిస్తే, ప్రస్తుతం మిశ్రమ ఎల్‌పీజీ బెంచ్‌మార్క్ ధర అంతర్జాతీయంగా ఏకంగా 46 శాతం మేర పెరగడం గమనార్హం.

మొబైల్ రీఛార్జ్ ధరల పెంపునకు రంగం సిద్ధం

15 శాతం పెరగనున్న టారిఫ్ ప్లాన్స్



దేశీయ టెలికాం రంగంలో గత కొన్నేళ్లుగా మొబైల్ రీఛార్జ్‌ల ధరలు నిరంతరం పెరుగుతున్నప్పటికీ, టెలికాం కంపెనీలు ఇప్పటివరకు గణనీయమైన ఆదాయ వృద్ధిని సాధిస్తూ వచ్చాయి. అయితే, గతంలో చేసిన టారిఫ్ పెంపుల వల్ల లభించిన ఆర్థిక ప్రయోజనాలు ఇప్పుడు నెమ్మదిగా ముగింపునకు వస్తున్నాయి. ఈ తరుణంలో కంపెనీలు మళ్లీ రీఛార్జ్ ధరలను పెంచకపోతే, రాబోయే నెలల్లో వాటి ఆదాయ వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితమై మందగించే ప్రమాదం ఉందని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ తాజా నివేదిక ప్రకారం, 2027 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ టెలికాం కంపెనీలు రెండంకెల ఆదాయ వృద్ధిని నమోదు చేయాలంటే కొత్త టారిఫ్‌ల పెంపు అనివార్యం కానుంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలోనే ప్రైవేట్ టెలికాం కంపెనీలు స్మార్ట్‌ఫోన్ ప్లాన్ ధరలను సుమారు 15 శాతం మేర పెంచే అవకాశం ఉందని ఈ సంస్థ అంచనా వేస్తోంది. గడచిన 2026 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ టెలికాం కంపెనీల పరిస్థితి స్థిరంగా సాగింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాల సంయుక్త వైర్‌లెస్ ఆదాయం దాదాపు 10 శాతం వృద్ధితో 2.7 లక్షల కోట్లకు చేరుకుంది. అయితే, ఈ వృద్ధి రేటు 2025 ఆర్థిక సంవత్సరంలో నమోదైన 13 శాతం వృద్ధి కంటే తక్కువగా ఉండటం గమనార్హం. గతంలో సగటు వినియోగదారు ఆదాయం పెరగడం వల్లే ఈ వృద్ధి సాధ్యమైంది. ముఖ్యంగా జూలై 2024లో జరిగిన టారిఫ్ పెంపు ప్రభావం ,మెరుగైన కస్టమర్ ప్రొఫైల్‌ల కారణంగా సగటు వినియోగదారు ఆదాయం సుమారు 8.5 శాతం పెరిగింది. చందాదారుల సంఖ్య పరంగా చూస్తే, 2026 ఆర్థిక సంవత్సరంలో మొబైల్ చందాదారుల సంఖ్య సుమారు 17 మిలియన్లు పెరిగినప్పటికీ, దేశంలో మొత్తం మొబైల్ వినియోగదారుల సంఖ్య మార్చి 2017 నాటి పాత గరిష్ఠ స్థాయిల కంటే తక్కువగానే ఉంది. గత కొన్నేళ్లుగా రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు పెరగడం, కనీస రీఛార్జ్ పరిమితులు ఎక్కువ కావడంతో చాలా మంది అదనపు సిమ్ కార్డ్‌లను (మల్టిపుల్ సిమ్స్) వాడటం మానేశారు. ూశ్రీంశీ =ఋుః జియో యూజర్లకు షాక్: ఇకపై ఆ బెనిఫిట్స్ కావాలంటే ?349 రీఛార్జ్ తప్పనిసరి! కొత్త కస్టమర్లను ఆకర్షించడంలో రిలయన్స్ జియో 15 మిలియన్ల కొత్త మొబైల్ కస్టమర్లతో అగ్రస్థానంలో నిలవగా, భారతీ ఎయిర్‌టెల్ 11 మిలియన్ల కొత్త కస్టమర్లతో ఆ తర్వాతి స్థానంలో నిలిచింది. మరోవైపు వొడాఫోన్ ఐడియా పరిస్థితి మరింత క్షీణించి, ఈ ఏడాది దాదాపు 10 మిలియన్ల కస్టమర్లను కోల్పోయింది. దీంతో మార్కెట్ వాటాలో జియో 41.5 శాతానికి, ఎయిర్‌టెల్ 35 శాతానికి పైగా తమ పట్టును పెంచుకోగా, వొడాఫోన్ ఐడియా వాటా 15.7 శాతానికి పడిపోయింది. అయితే, మొత్తం చందాదారుల సంఖ్య పెద్దగా పెరగనప్పటికీ, డేటా వినియోగదారుల సంఖ్య మాత్రం 31 మిలియన్లు పెరిగి దాదాపు 890 మిలియన్లకు చేరుకుంది. ప్రస్తుతం ప్రైవేట్ టెలికాం కంపెనీల కస్టమర్లలో దాదాపు 87 శాతం మంది డేటా సేవలను ఉపయోగిస్తుండటం విశేషం. ఈ మార్పు వల్ల ఎయిర్‌టెల్ అత్యధికంగా లబ్ధి పొందింది, ఆ కంపెనీకి చెందిన చెల్లింపులు చేసే కస్టమర్లలో 80 శాతానికి పైగా డేటాను వాడుతున్నారు. దేశంలో 5+ సేవల విస్తరణ తర్వాత డేటా ట్రాఫిక్ సుమారు 29 శాతం పెరిగింది. ప్రస్తుతం ప్రతి కస్టమర్ సగటున నెలకు 34 +దీ కంటే ఎక్కువ డేటాను ఉపయోగిస్తున్నారు, ఇది గతంలో 27 +దీగా ఉండేది. అయినప్పటికీ, కంపెనీలు అందిస్తున్న ఉచిత ,అపరిమిత 5+ డేటా ఆఫర్ల కారణంగా ఈ పెరిగిన వినియోగాన్ని పూర్తిగా ఆదాయంగా మార్చుకోలేకపోతున్నాయి. జియో కస్టమర్లలో సగానికి పైగా ఇప్పుడు 5+ని ఉపయోగిస్తున్నందున, ఆ కంపెనీ ఉచిత ఆఫర్లను నిలిపివేసి ఎక్కువ డేటాను ఉపయోగించే వారి నుండి అదనపు ఆదాయాన్ని సంపాదించే వ్యూహాలను అమలు చేయాల్సి ఉంటుంది. 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో అంచనా వేస్తున్న 15 శాతం టారిఫ్ పెంపు గనుక అమల్లోకి వస్తే, రోజుకు 1.5+దీ డేటా ఇచ్చే బేసిక్ స్మార్ట్‌ఫోన్ ప్లాన్ ధర ప్రతి 28 రోజులకు సుమారు రూ. 50 మేర పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల కంపెనీల మొత్తం వైర్‌లెస్ ఆదాయం దాదాపు ?3 ట్రిలియన్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం కారణంగా గృహ బడ్జెట్లపై ఒత్తిడి ఉన్నందున కంపెనీలు ఈ పెంపును కొంతకాలం వాయిదా వేసే అవకాశం కూడా ఉంది. అయినప్పటికీ, భవిష్యత్తులో టెలికాం రంగానికి బలమైన అవకాశాలు ఉన్నందున మోతీలాల్ ఓస్వాల్ బ్రోకరేజ్ సంస్థ భారతీ ఎయిర్‌టెల్, భారతీ హెక్సాకామ్ ,రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లను తమ ఫేవరెట్ ఎంపికలుగా పేర్కొంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

నిఫ్టీ ఐటీ భారీ పతనం ఉద్యోగుల వేరియబుల్ పే

ఆన్‌బోర్డింగ్‌పై తీవ్ర ప్రభావం మీరు ఏం చేయాలి



గ్లోబల్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో జూన్ 8న నిఫ్టీ ఐటీ ఇండెక్స్ భారీగా పతనమైంది. ముఖ్యంగా టీసీఎస్ , ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ టెక్ కంపెనీల షేర్లు గణనీయంగా పడిపోవడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. మార్కెట్‌లో కనిపిస్తున్న ఈ ఒడిదుడుకులు కంపెనీల అంతర్గత నిర్ణయాలపై, ముఖ్యంగా వేరియబుల్ పే మరియు ఫ్రెషర్ల ఆన్‌బోర్డింగ్‌పై నేరుగా ప్రభావం చూపుతాయి. ఐటీ ఉద్యోగులు ఈ సమయంలో రాబోయే త్రైమాసిక ఫలితాలను నిశితంగా గమనిస్తూ ఉండటం అవసరం.అమెరికా మార్కెట్లలో కనిపిస్తున్న బలహీనతే భారత ఐటీ రంగంలో ఈ ఆకస్మిక పతనానికి ప్రధాన కారణం. అక్కడ వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో గ్లోబల్ క్లయింట్లు తమ ప్రాజెక్ట్ బడ్జెట్‌లను తగ్గించుకుంటున్నారు. దీనివల్ల భారతీయ ఐటీ సేవల సంస్థల ఆదాయ వృద్ధి మందగించే అవకాశం ఉంది. ఫలితంగా, కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి, ఇది తరచుగా బోనస్‌ల కోతకు దారితీస్తుంది. స్థానిక మార్కెట్ కదలికలను అంచనా వేయడానికి ఇన్వెస్టర్లు అమెరికా టెక్ కంపెనీల సంపాదన వివరాలను ట్రాక్ చేయాల్సి ఉంటుంది.ఐటీ ఉద్యోగాలు, వేరియబుల్ పేపై నిఫ్టీ ఐటీ ప్రభావంప్రస్తుతం భారతీయ ఐటీ ఉద్యోగుల్లో ఉద్యోగ భద్రతపై ఆందోళన నెలకొంది. తమ ఆపరేటింగ్ మార్జిన్లను కాపాడుకోవడానికి చాలా కంపెనీలు వేరియబుల్ పే విభాగంలో కోతలు విధిస్తున్నాయి. ప్రాజెక్టుల రాక తగ్గడంతో 'బెంచ్'పై ఉన్న ఉద్యోగుల సంఖ్య పెరగడం కూడా రిస్క్‌గా మారింది. ఇలాంటి క్లిష్ట సమయంలో ఉద్యోగం కోల్పోకుండా ఉండాలంటే 'నిష్' టెక్నాలజీలపై పట్టు సాధించడం ఉత్తమం. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోవాలంటే నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడమే ఏకైక మార్గం.కంపెనీలు ఆన్‌బోర్డింగ్‌ను వాయిదా వేస్తుండటంతో ఫ్రెషర్లు తమ జాయినింగ్ డేట్స్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రిక్రూట్‌మెంట్ సైకిళ్లతో పోలిస్తే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కూడా గణనీయంగా తగ్గాయి. అయితే, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ప్రత్యేక విభాగాల్లో నియామకాలు ఇంకా బలంగానే ఉన్నాయి. ముఖ్యంగా జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో నైపుణ్యం పెంచుకుంటే ఉద్యోగార్థులు ఇతరుల కంటే మెరుగైన అవకాశాలు పొందవచ్చు. ప్రస్తుతం ఈ రంగాలే కెరీర్ స్థిరత్వానికి, వృద్ధికి భరోసా ఇస్తున్నాయి.నిఫ్టీ ఐటీ ట్రెండ్స్.. భవిష్యత్తు ఎలా ఉండబోతోంది?ప్రధాన ఐటీ స్టాక్స్‌లో ఇటీవల కనిపిస్తున్న మార్పులను కింది పట్టికలో చూడవచ్చు. గ్లోబల్ మార్కెట్ల పతనం భారతీయ ఐటీ దిగ్గజాలపై ఎలాంటి ప్రభావం చూపిందో ఈ డేటా స్పష్టం చేస్తోంది. ఈ గణాంకాలను అర్థం చేసుకోవడం ద్వారా రాబోయే ఏడాదిలో జీతాల పెంపుమరియు శాలరీ ట్రెండ్స్‌ను అంచనా వేయవచ్చు.వచ్చే వారం రోజుల్లో రూపాయి విలువ మరియు అమెరికా క్లయింట్ల నుంచి వచ్చే అప్‌డేట్స్‌ను నిశితంగా గమనించాలి. ప్రస్తుత ఈ తిరోగమనం తాత్కాలికమా లేక దీర్ఘకాలికంగా ఉంటుందా అనేది ఈ అంశాలే నిర్ణయిస్తాయి. ఐటీ నిపుణులు ఇప్పుడు హైబ్రిడ్ వర్క్ పాలసీలకు మరియు ఏఐ టూల్స్‌కు అలవాటు పడటం తప్పనిసరి. ఈ మార్పుల పట్ల అప్రమత్తంగా ఉండటం వల్ల కెరీర్ మరియు పెట్టుబడుల విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోవచ్చు. స్వల్పకాలిక అడ్డంకులు ఉన్నప్పటికీ, ఐటీ రంగం మళ్ళీ పుంజుకునే సత్తా కలిగి ఉంది.

బంగారం ధరలు భారీగా తగ్గబోతున్నాయి



ఆందోళన కలిగిస్తున్న గత ట్రెండ్స్.. కొనుగోలుదారులకు కీలక హెచ్చరిక ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు అనేక హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో సర్వకాలిక గరిష్ఠ స్థాయికి చేరుకున్న బంగారం ధరలు, ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో గణనీయంగా తగ్గుతూ వచ్చాయి. అయినప్పటికీ, దేశీయంగా మాత్రం భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇటీవల విడుదల చేసిన గోల్డ్ మార్కెట్ కామెంటరీ: హైకింగ్ అప్ ఎ వోల్కనో నివేదిక ప్రకారం.. ఈ ఏడాది మే నెలలో అంతర్జాతీయంగా ధరలు 1.4 శాతం తగ్గినప్పటికీ, భారతదేశంలో మాత్రం ధరలు 4.1 శాతం మేర బలంగా పెరగడం గమనార్హం. మే నెలాఖరు నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకు ఐ4,546 వద్ద ముగిసింది. అంతర్జాతీయ ఒత్తిళ్ల నడుమ కూడా ఈ ఏడాది ఇప్పటివరకు భారత దేశీయ మార్కెట్లో బంగారం దాదాపు 20 శాతం మేర ఆకట్టుకునే రాబడులను అందించింది. పశ్చిమ ఆసియాలో (మధ్యప్రాచ్యం) రోజురోజుకూ పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు అంతర్జాతీయ బులియన్ మార్కెట్లలో నెలకొన్న తీవ్ర అస్థిరతల కారణంగానే భారతదేశంలో ధరలు ఈ విధంగా పెరిగాయి. దీనికి తోడు దేశీయంగా కొన్ని కీలక పరిణామాలు కూడా దీనిపై ప్రభావం చూపాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా బంగారం కొనుగోళ్లను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని పౌరులను కోరారు. ఈ విజ్ఞప్తితో పాటు విపరీతంగా పెరిగిన ధరల కారణంగా భారతదేశం, జపాన్, దక్షిణ కొరియా వంటి భౌతిక మార్కెట్లలో బంగారం డిమాండ్ కొంత మేర తగ్గింది. దేశ చెల్లింపుల బ్యాలెన్స్‌పై ఒత్తిడిని తగ్గించడానికి మరియు విచక్షణారహితంగా జరిగే దిగుమతులను అరికట్టడానికి ప్రభుత్వం బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ఈ సుంకాల పెంపు నేరుగా దేశీయ మార్కెట్ లో బంగారం ధర మరింత పెరగడానికి దారితీసింది. బంగారం ధరలు భారీగా తగ్గాయి.. ఈ రోజు తగ్గుదలతో పసిడి రేటు ఎంతకు దిగి వచ్చిందంటే.. జూన్ 8, సోమవారం ధరలు ఇవే.. బంగారం ధరల గత రెండు దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే, ధరలు గణనీయంగా పెరిగిన ప్రతిసారీ, దాని తర్వాత అంతే స్థాయిలో పెద్ద పతనం సంభవించడం ఒక చారిత్రక సరళిగా వస్తోంది. గత 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమైన బంగారం రికార్డు స్థాయి ర్యాలీ, ఈ సంవత్సరం జనవరి 29న ఔన్సుకు ఐ5,594.82 వద్ద సర్వకాలిక గరిష్ఠ స్థాయిని తాకింది. ఈ సుదీర్ఘ కాలంలో బంగారం ఇన్వెస్టర్లకు సుమారు 245 శాతం అద్భుతమైన రాబడిని అందించడం విశేషం. అయితే, ఈ సర్వకాలిక గరిష్ఠ స్థాయిని తాకినప్పటి నుండి ధరల్లో క్రమంగా క్షీణత ప్రారంభమైంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం తన గరిష్ఠ స్థాయి నుండి సుమారు 22 శాతం పడిపోయి, సోమవారం ఉదయం ఔన్సుకు ఐ4,368 వద్ద ట్రేడ్ అవుతోంది. ఈ చారిత్రక ధోరణి మరియు ప్రస్తుత పతన క్రమాన్ని బట్టి చూస్తే, భవిష్యత్తులో భారతదేశంలో కూడా బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాంకేతిక విశ్లేషణలు మరియు గత చరిత్ర ఆధారంగా, బంగారం ధరలు తిరిగి తమ దీర్ఘకాలిక పెరుగుదల పథంలోకి రావడానికి ముందు, రాబోయే నెలలు లేదా సంవత్సరాలలో మరికొన్ని గణనీయమైన పతనాలను చవిచూసే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

గూగుల్ ఉద్యోగికే తప్పని అద్దె షాక్

ట్రాఫిక్ అయినా భరిస్తా కానీ ఆ రెంట్ కట్టలేను బాబోయ్!



మన దేశపు సిలికాన్ వ్యాలీగా పిలవబడే బెంగళూరు లో ఐటీ ఉద్యోగం సంపాదించడం, అక్కడ సొంతంగా బతకడం ఒక కల అని చాలామంది అనుకుంటారు. అక్కడ పనిచేసే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు లక్షల్లో జీతాలు ఉంటాయి కాబట్టి వాళ్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని బయట ప్రపంచం ఊహిస్తుంది. కానీ, తాజాగా ఒక గూగుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు ఎదురైన రెంట్ షాక్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో ఒక పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. బెంగళూరులో ఆకాశాన్ని తాకుతున్న ఇళ్ల అద్దెలు, అంతకంటే దారుణంగా ఉన్న ట్రాఫిక్ సమస్యలపై ఈ సంఘటన సరికొత్త చర్చకు దారితీసింది.బెంగళూరులోని గూగుల్ ఆఫీస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న దివ్య పోర్వాల్ అనే యువతి, తన ఆఫీస్‌కు దాదాపు 10 కిలోమీటర్ల దూరంలో ఉంటోంది. ఈ దూరం ప్రయాణించడానికి ఆమెకు ప్రతిరోజూ ట్రాఫిక్ వల్ల ఏకంగా 2 గంటల సమయం పడుతుందట. ఈ రోజువారీ నరకం నుండి తప్పించుకోవడానికి, ఆఫీస్ పక్కనే ఇల్లు రెంట్‌కు తీసుకుంటే టైమ్ కలిసి వస్తుందని భావించి ఆమె ఇళ్ల వేట మొదలుపెట్టింది.ఆఫీస్ పరిసరాల్లో, ముఖ్యంగా గేటెడ్ కమ్యూనిటీలలో ఇళ్లను పరిశీలించిన దివ్యకు అక్కడ అద్దెలు చూసి ఫ్యూజులు ఎగిరిపోయాయి. కేవలం ఒకే ఒక్క బెడ్‌రూమ్ ఉన్న చిన్న ఫ్లాట్ (1దీఃఖ) రెంట్ నెలకు ?30,000 నుండి ?40,000 వరకు చెప్తున్నారట. గూగుల్ కంపెనీలో మంచి పొజిషన్‌లో ఉండి, భారీ జీతం తీసుకుంటున్నప్పటికీ, ఒక చిన్న సింగిల్ బెడ్‌రూమ్ ఇంటికి అంత అద్దె కట్టడం వేస్ట్ అని ఆమె భావించింది.దీనితో ఆమె ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. నెలకు ?40,000 అద్దె కట్టి జేబు ఖాళీ చేసుకోవడం కంటే, రోజుకు 2 గంటల పాటు ట్రాఫిక్‌లో ప్రయాణించడమే బెటర్ అని ఫిక్స్ అయిపోయింది. ఇదే విషయాన్ని ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ (ట్విట్టర్) లో పోస్ట్ చేయడంతో అది కాస్తా విపరీతంగా వైరల్ అయ్యింది.సోషల్ మీడియాలో నెటిజన్ల మధ్య యుద్ధం!ఈ పోస్ట్‌పై బెంగళూరు లో ఉంటున్న ఐటీ ఉద్యోగులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు.చాలామంది ఐటీ ప్రొఫెషనల్స్ దివ్య నిర్ణయాన్ని సమర్థిస్తూ, "మేము కూడా ఇలాంటి అద్దెల మంటను అనుభవిస్తున్నాము. ఐటీ కారిడార్స్ (ూ==, మాన్యతా టెక్ పార్క్) పరిసరాల్లో ఇళ్ల ధరలను కావాలనే పెంచేస్తున్నారు" అని కామెంట్స్ చేస్తున్నారు."కొన్ని పరిశ్రమలలో జీతాలు పెరగకపోయినా, ఈ ఇళ్ల అద్దెలు మాత్రం ఐటీ జీతాలను చూసి డబుల్ అవుతున్నాయి" అని మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, కొందరు నెటిజన్లు భిన్నంగా స్పందించారు. "ఉద్యోగులు ఎప్పుడూ తమ 'కంఫర్ట్ జోన్' లేదా కేవలం ఐటీ ఏరియాల్లోనే ఇళ్ల కోసం వెతుకుతారు, అందుకే అక్కడ డిమాండ్ పెరిగి రేట్లు అలా ఉన్నాయి. కొంచెం పక్కకు వెళ్లి వెతికితే తక్కువ ధరకే ఇళ్లు దొరుకుతాయి" అని సలహాలు ఇస్తున్నారు.బెంగళూరు నగరంలో దాదాపు 1.2 కోట్ల జనాభా ఉంది. ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు, వర్షం వస్తే రోడ్లు మునిగిపోవడం, గుంతల రోడ్లు.. వీటన్నింటికీ తోడు ఈ అద్దెల భారం ఐటీ ఉద్యోగుల జీవితాలను ఎంత ఇబ్బంది పెడుతున్నాయో ఈ వైరల్ పోస్ట్ నిరూపించింది.

ఏటీఎంలలో డబ్బులు అయిపోయాయా

చిన్న నగరాల్లో క్యాష్ కష్టాలు..



ఈ మధ్య కాలంలో మీరు మీ ఊర్లో లేదా చిన్న చిన్న టౌన్లలో ఏటీఎం నుంచి డబ్బులు తీయడానికి వెళ్ళినప్పుడు 'నో క్యాష్' అనే బోర్డులు చూశారా అవును, ప్రస్తుతం దేశంలోని చిన్న నగరాలు, పట్టణాల్లో కొన్ని ూవీ లలో నగదు కొరత సమస్య తలెత్తుతోంది. దీనిపై ఏటీఎం ఆపరేటర్ల ప్రతినిధి సంస్థ 'కాట్మి' ఆర్‌బీఐ దృష్టికి కొన్ని కీలక విషయాలను తీసుకెళ్లింది. అసలు దేశంలో కరెన్సీ కొరత ఉందా లేక బ్యాంకులు చేస్తున్న పొరపాటా సామాన్య ప్రజలపై దీని ప్రభావం ఎంత ఉంటుంది అనే పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. మెట్రోలకే ఎక్కువ డబ్బులు.. చిన్న ఊర్లకు మొండిచేయా మన దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి దేశవ్యాప్తంగా దాదాపు 65,000 ఏటీఎంలు ఉన్నాయి. అయితే, ఎస్బీఐ తన ఏటీఎంలలో సగానికి పైగా మెట్రో సిటీలలో ఉన్న వాటికే ఎక్కువ నగదును పంపిణీ చేస్తోందట. దీనివల్ల చిన్న పట్టణాలు లలో ఉండే ఏటీఎంలకు తగినంత నగదు అందడం లేదు. ఏటీఎం కంపెనీల సీఈఓల ప్రకారం.. మిగతా బ్యాంకులు ఈ సమస్యను మేనేజ్ చేస్తున్నప్పటికీ, ఎస్బీఐ మాత్రం ఈ విషయంలో వెనుకబడిపోయింది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, గత నవంబర్ 2025 లో ఏటీఎంలకు కావాల్సిన క్యాష్ లో 80 శాతం సరఫరా జరిగితే, అది ఏప్రిల్ 2026 నాటికి కేవలం 57 శాతానికి పడిపోయింది. దీనివల్ల ఏటీఎంలు మూతపడి తమకు భారీగా నష్టాలు వస్తున్నాయని, బ్యాంకింగ్ రంగం తమకు రూ. 100 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని కాట్మి డిమాండ్ చేస్తోంది. దేశంలో డబ్బుల్లేవా ఆర్‌బీఐ గవర్నర్ ఏమంటున్నారు నిజానికి దేశంలో చలామణిలో ఉన్న కరెన్సీ చాలా ఎక్కువగానే ఉంది.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్..
యశ్ టాక్సిక్ బీటీఎస్ వీడియో అదిరిందంతే



కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్.తెలుగు వార్తలు గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బీటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ప్రాంచైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

ఆగస్టు 7న 'కొరియన్ కనకరాజు' రిలీజ్?
వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.
అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.



చిత్ర పరిశ్రమలో ఇంకా వివక్ష ఉంది.. కాజల్ షాకింగ్ కామెంట్స్

అందం, ఐశ్వర్యం, ఆనందం, ఆసక్తి, ఆకర్షణ, నిరాకరణ, సంతృప్తి, అసంతృప్తి, ఆవేదన అన్నీ కలగలిపిన పరిశ్రమ సినిమా. ఇక్కడ ప్రతిభ, అదృష్టాలను పరీక్షించుకుని ఉన్నంత స్థాయికి చేరుకున్న వారు ఎందరో. తమ కలలను పండించుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నా వారు ఉన్నారు. అదే సమయంలో వివక్ష గొంతెత్తే వారు ఉంటూనే ఉన్నారు. అలాంటి వారిలో ఇప్పుడు కాజల్ అగర్వాల్ చేరారు. లక్ష్మీకల్యాణం అనే తెలుగు చిత్రంతో కథానాయికిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ అగ్ర కథానాయిక స్థాయికి చేరారు. కాజల్ బిజీగా ఉన్న తరుణంలోనే పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి ప్రవేశించారు. అలా ఒక బిడ్డకు తల్లి కూడా అయినా ఈ ఉత్తరాది భామ మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. కాజల్ తాజాగా నటించిన ది ఇండియా స్టోరీ చిత్రం జూలై 24న తెరపైకి రానుంది. కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్--3 చిత్రం విడుదల కావలిసి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కాజల్ సందర్భం వచ్చినప్పుడల్లా గ్లామర్ ను ప్రదర్శిస్తూ అవకాశాల వేటలో పడుతున్నారు. తాజాగా చిత్రపరిశ్రమలో వివక్ష గురించి ఒక ఇంటర్వ్యూలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. పారితోషికం విషయంలో ఆడ, మగ మధ్య వివక్ష లేదని చెప్పలేను కానీ ఈ పరిస్థితి మారాలి. సినిమా ఇప్పుడు కార్పొరేట్‌గా మారిపోతోంది. అయినా ఆడ, మగ మధ్య పారితోషికం విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది. నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తి ఎక్కువ. నాకు అక్కడ లేని సౌకర్యం దక్షిణాది చిత్ర పరిశ్రమలో కలుగుతుందని కాజల్ అగర్వాల్ పేర్కొన్నారు.

నా ఆలోచనా విధానాన్ని వాళ్లు అర్థం చేసుకోలేదు..
హాట్ టాపిక్‌గా కంగనా రనౌత్ కామెంట్స్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడమంటే చాలా కష్టమని తెలిసిందే. అందులోనా ప్రత్యేకించి సినీ పరిశ్రమలో రాణించాలనుకునే అమ్మాయిలు ఎన్నో కష్టాలను అధిగమిస్తే కానీ సక్సెస్‌ను అందుకోలేరు. అలా సక్సెస్‌ఫుల్‌గా స్టార్‌డమ్ సంపాదించుకోవడమే కాదు రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ చట్టసభల్లోకి అడుగుపెట్టింది బాలీవుడ్ భామ కంగనారనౌత్. ఇండస్ట్రీలో ముక్కుసూటితనంతో మొహమాటం లేకుండా ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. ప్రస్తుతం భారత్ భాగ్య విధాత సినిమాలో నటిస్తోంది కంగనా. ఈ మూవీ ట్రైలర్‌కు మంచిస్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఓ చిట్ చాట్ సెషన్‌లో తన వ్యక్తిగత జీవిత ప్రయాణం, ప్రొఫెషనల్ జర్నీ, సినిమా గురించి కంగనారనౌత్ పలు విషయాలు షేర్ చేసుకుంది. తన తల్లిదండ్రులు తన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోలేదంటూ కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన విషయాన్ని షేర్ చేసుకుంది. తాను ఇండస్ట్రీకి 16, 17 ఏండ్ల వయస్సులో ఎంట్రీ ఇచ్చానని.. ఆ తర్వాత క్వీన్, తను వెడ్స్ మను చిత్రాల్లో మంచి సక్సెస్ అందుకున్నానని చెప్పింది. అయితే తాను మంచి స్టార్‌డమ్ సంపాదించినప్పటికి ఎల్లప్పుడూ తన ఎదుగుదల ఇండస్ట్రీలో తన చుట్టూ ఉన్నవారికి నష్టం కలిగించకూడదని నమ్మానని చెప్పింది కంగనా. తన సక్సెస్‌తోపాటు ఇతరులను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే కోరిక తనకు ఎప్పుడూ ఉండేదని, ఈ నమ్మకం సిల్వర్ స్క్రీన్‌పై, స్క్రీన్ వెనుక తన నిర్ణయాలను ప్రభావితం చేస్తూనే ఉందని చెప్పుకొచ్చింది కంగనా రనౌత్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

నాగచైతన్య వృషకర్మ నుంచి క్రేజీ న్యూస్.. భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్.తెలుగు వార్తలు వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.